ANDHRA BHOOMI Phone: Editorial — 74803
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఉదయం **

నంపుటి 7 : సంచిక 313 * సికిందరాబాద్ 21-8-1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ,, 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, సెం.మీ. 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (నర ధారి అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

అందాల రాణి
మరు కూడా చూడవచ్చు!
జనారసి, కటన్, మైసూర్, ప్యూర్ అండ్ అన్, పట్టు
చీరెలు
లేడీస్ ఫేర్
వస్త్ర వ్యాపారులు ఆనంద్ రోడ్, హైదరాబాద్
ఫోన్ : 51765

రాజకీయ విభేదాలకు అతీతంగా మున్సిపాల్టీల నిర్వహణ

పౌర సన్మానానికి సమాధానమిస్తూ రాష్ట్రపతి జాకీర్‌హుసేన్ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

పౌర పరిపాలనా సంస్థ సంఘ జీవితానికి సంబంధించినది కాబట్టి ఈసంస్థ నిర్వహణ రాజకీయాలకు అతీతంగా సాగాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ అన్నారు

రాష్ట్రపతికి నగర మున్సిపల్ కార్పొరేషన్ నేడు పబ్లిక్ గార్డెన్స్‌లో పౌర సన్మానం జరిపింది.

మేయర్ శ్రీ అక్బర్ అలీఖాన్ ఆయనకు జ్ఞాపికనూ పెండినమూనాను సమర్పించారు.

మేయర్ శ్రీ నాసిర్ పౌరసన్మాన పత్రాన్ని ఉర్దూలో చదివారు. డాక్టర్ జాకీర్ హుసేన్ బహుముఖ ప్రతిభను, వివిధ రంగాలలో ఆయన చేసిన విశిష్ట సేవలకు ఈసన్మాన పత్రంలో ఉగ్గడించారు.

గవర్నర్ శ్రీ పట్టం భూమిపిళ్ళై, ఆయన సతీమణి శ్రీమతి పొన్నమ్మ భూమిపిళ్లై, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రామమ్మ, కైనికాధికారులు, ప్రభుత్వాధికారులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కౌన్సిలర్లు, పౌరులు ఈ సన్మాన సభకు హాజరైనారు.

రాష్ట్రపతి హైదరాబాద్‌లో గడచిన తన బాల్యపు రోజులను జ్ఞాపకం చేసుకొన్నారు.

"హైదరాబాద్‌లోనే పుట్టాను. పదేళ్ళప్రాయంవరకు బాల్యజీవితం ఇక్కడే గడిచింది. ఆ తర్వాత ఇక్కడి నుండి వెళ్ళిపోయాను. ఢిల్లీలోనే ఎక్కువకాలం గడిచింది, అయినా హైదరాబాదే "నా జన్మభూమి" అని రాష్ట్రపతి అన్నారు.

హైదరాబాద్ మహానగరంలో విభిన్న సంస్కృతులు సమ్మేళనం పొందాయని, ఇది ఉత్తర దక్షిణాలకు ఉత్తమ వారధి అని, భారతీయ సంస్కృతికి ఈనగరం ప్రతీక అని రాష్ట్రపతి అన్నారు.

వివిధ సంస్కృతులు, భాషలకు ఈ మహానగరం సంగమ స్థానమని, భిన్నత్వంలో ఏకత్వాన్ని అన్వేషించడానికి హైదరాబాద్ ఆదర్శస్థానమని శ్రీ జాకీర్ హుసేన్ అన్నారు.

దేశానికి ఈ నాడు కావలసింది ఐకమత్య అవగాహన అని, దేశం స్వతంత్రమైనది గనుక, ఇక విభేదాలు, తగవులు ఉన్నా పరస్పరాలేదనుకోవడం కూడదని, స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకోవడం కంటె సంరక్షించుకోవడమే అతికష్టమైనదని అందరూ గుర్తించాలని ఆయన చెప్పారు.

తన జీవితంలో అధికభాగం విద్యారంగంలో గడిచిందని, అధ్యాపకులు నిర్వహించే పాత్ర దేశానికి గొప్ప ప్రాధాన్యంగలదని విద్యార్థులను విడదీయడం కాకుండా సన్నిహితం చేయాలని ఆయన అన్నారు.

ఎంతో ముఖ్యమైన విద్యారంగంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పనీ చేయకపోవడం విచారకరమని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ ముందు రానున్న అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళిక పథకాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంలో శ్రీ జాకీర్ హుసేన్ తాను చికిత్సకోసం వెళ్ళిన ఒక ఐరోపా నగరం గురించి ప్రస్తావించారు. "అస్పత్రిలో ఉండగా బడిపిల్లలు సమస్కరిస్తూ వెళ్ళేవారు గేలిచేస్తున్నారేమో నమకొన్నాను, కాని విదేశస్థులను చూడగానే మర్యాదగా ప్రవర్తించాలని వారికి బడిలో చెప్తారని తర్వాత తెలిసింది. ఎక్కడ చూసినా నేత్రపర్వంగా ఉండేరీతిలో పరిసరాలు ఉండేవి. నగరాన్ని అంత చక్కగా అలంకరించి దేశీయులను ఆ నగరవాసులు ఆకర్షించేవారు" అని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రపతికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రభుత్వం తరపున స్వాగతం చెప్పారు. డాక్టర్ జాకీర్ హుసేన్ హైదరాబాద్‌లో ఉన్నించడం గర్వకారణమన్నారు.

బ్రిటన్‌కు చైనా ప్రభుత్వ అల్టిమేటమ్

హాంకాంగ్ ఆగస్టు 20 (రాయిటర్)

హాంకాంగ్‌లోని మూడు కమ్యూనిస్టు పత్రికలను నిషేధిస్తూ జారీచేసిన ఉత్తర్వులను 48 గంటలలోగా రద్దు చేయాలని చైనా నేడు బ్రిటన్‌కు అల్టిమేటమ్ ఇచ్చినది.

పెకింగ్‌లోని బ్రిటిష్ రాయబారికి నోటీసు అందచేశారని చైనా రేడియో ప్రకటించింది.

మావోసతికి, లిన్‌పియావోకు మధ్య తగాదావచ్చిన సూచన

తైపే ఆగస్టు 20 (ఎ.పి)

మావోసతి చింగ్-చింగ్‌కు, రక్షణ మంత్రి లిన్ పియావోలకు మధ్య తగాదా ఏర్పడిన సూచనలు కనిపిస్తున్నాయని ఇక్కడి గూఢచారి వర్గాల ద్వారా తెలుస్తున్నది.

టిబెటుకు మావోసతి పంపిన రెడ్ గార్డులు లిన్ పియావోకు మధ్య తగాదా వచ్చినట్టు తెలుస్తున్నది.

పెకింగ్‌లోని నిషేధం, కేంద్ర రాయబారి కార్యాలయం ఎదుట నేడు చైనీయులు నిరసన ప్రదర్శనలు జరిపారని న్యూస్ ఏజెన్సీ వార్తాసంస్థ తెలుపుతున్నది.

కేంటన్‌కు అదనపు బలాల తరలింపు

హాంకాంగ్, ఆగస్టు 20 (రాయిటర్)

కేంటన్ నగరంలో విమానాశ్రయం ఇరవై తిరుగుబాటు దారుల అధీనంలోనే ఉండడం, క్వాంటన్ రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పోరాటం వ్యాపించడంతో మావోకు విశ్వాసపాత్రులైన వేలాదిమంది సైనికులను హుటాహుటిగా ఆ నగరానికి పంపుతున్నారు.

గత 24 గం.లలో కేంటన్ ప్రాంతం నుండి ఇక్కడికి చేరిన ప్రయాణీకులు తెలిపిన సమాచారాన్ని ఉదహరిస్తూ హాంకాంగ్‌లోని పత్రికలు ఈ విషయం ప్రకటించాయి. ప్రధాని చౌఎన్-లై రాజీ యత్నాలు విఫలమైనాయనీ పరిస్థితి అదుపు తప్పినదనీ ఆ వార్తలు పేర్కొంటున్నాయి.

పోరాటంలో గాయపడిన చైనీయులు అక్కడ పోర్చుగీస్ మకావోలోనికి అనుమతులు నిండిపోతున్నాయని ఒక పత్రిక పేర్కొన్నది.

గాయపడిన చైనీయులు లోటు జ్వారా, డ్రిప్ ఫీజులతో మకావోకు తప్పించుకుపోతున్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

"పీపుల్స్ డేలీ" అనే పత్రిక చైనాలోని సంగతి ఆ ద్వారా అందిన సమాచారాన్ని ఉటంకిస్తూ, ప్రధానిపై వ్యాసకర్త తీవ్ర విమర్శలు కురిపించినట్టు తెలుపుతున్నదని పేర్కొన్నది.

47 వ డివిజన్‌కు చెందిన 1వే వేల మంది సైనికులు ఆగనగరాన్ని చుట్టుముడుతున్నారనికూడా ఆ పత్రిక తెలిపింది.

మూడు రోజులపాటు కేంటన్ నగరంలో అల్లరిరాజ్యాలు పోరాటం జరిపారు.

కేంటన్-హాంకాంగ్ రైలు మార్గాన్ని పారిశ్రామికులు నిర్మించారనీ ఆ పత్రిక పేర్కొన్నది.

పోరాటం క్వాంటన్ ఉత్తరప్రాంతానికి వ్యాపించినది. అపరిమితంగా జనష్టం సంభవించినది.

"కేంటన్ నగర పరిస్థితి మావోకు ఆయన వారసుడు రక్షణ మంత్రి అయిన లిన్ పియావోకు చేయిజారి పోయిందని మితవాద పత్రిక "సింగ్ తావోజీ పావో" పేర్కొన్నది.

కేంటన్‌లో శాంతి నెలకొల్పే చర్యల నిమిత్తం కేంటన్ రెడ్‌గార్డ్ నాయకులను కేకింగ్‌కు తీసుకు రావడానికి ప్రధాని చౌ ఎన్ లై ఒక విమానం పంపించారనీ అయితే అక్కడి ప్రత్యర్థి రెడ్‌గార్డ్ పరాల నాయకులు సంప్రదించడం లేదనీ ఆ పత్రిక పేర్కొన్నది.

ముద్రాసులో రాజకీయ నాయకుల సభలపై పోలీసు నిఘా ఏర్పాటు

మద్రాసు, ఆగస్టు 20

[illegible] సభలకు హాజరు కానున్న [illegible] సమస్యపై మద్రాసు ప్రభుత్వం అప్రమత్తమైంది.

డి.ఎం.కె. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన [illegible] ఈ పద్ధతి కొనసాగిస్తోంది.

కాంగ్రెస్, స్వతంత్ర మద్దతు పార్టీలు తమకు నాయకులుగల పార్టీ సభలకు వెళ్ళాలని పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్రానికి త్వరలో ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు

నెల్లూరు, ఆగస్టు 20 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్‌కు త్వరలోనే ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు కానున్నట్టు రాష్ట్ర సమాచార, కార్మిక శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

పత్రికా సంపాదకులు, నిర్వాహకులు విభేదాల సమస్యల పరిష్కారానికై త్వరలోనే హైదరాబాద్‌లో ఒక చర్చాగోష్ఠి ఏర్పాటు చేయనున్నామనీ, దాని తేదీ నిర్ణయం తదుపరి జరుగుతుందనీ ఆయన అన్నారు.

ఈనెల 27న ఢిల్లీకి సిక్కిమ్ మహారాజు రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ప్రధాని ఇందిరా గాంధీ ఆహ్వానంపై సిక్కిమ్ రాజు దంపతులు ఈనెల 27న ఢిల్లీకి వస్తున్నారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు వారు భారతదేశంలో పర్యటిస్తారు.

"నాగార్జున సాగర్‌పై బ్రిడ్జ్‌గేట్ల ఏర్పాటు వివరాలు తెలియవు"

మైసూర్ ముఖ్యమంత్రి నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

నాగార్జున సాగర్ ఆనకట్టపై బ్రిడ్జ్ గేట్ల నిర్మాణం గురించి మైసూర్‌కు అసలు సమగ్రంగా తెలియదని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ అంగీకరించారు.

ఆ గేట్ల ఏర్పాటు ద్వితీయ దశ నిర్మాణం కార్యక్రమంలోకి వస్తుందా లేక తొలిదశ నిర్మాణ కార్యక్రమంలోకి వస్తుందా అని ప్రశ్నించగా, అసలు దానిని గురించి స్పష్టంగా తెలియదని ఆయన చెప్పారు.

దేశరక్షణనిధికి 80 కోట్లు వసూలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

దేశరక్షణ నిధికి జూలై మాసాంతం వరకు మొత్తం 80.41 కోట్ల రూపాయలు విరాళంగా వచ్చాయి.

నియంత్రుత్వ శక్తులు, మత తత్వవాదులతో పోరాటానికి ప్రతిన

ప్రజాస్వామ్య పటిష్టతకై విభేదాలు విస్మరించాలని ప్రజలకు చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 యుఎన్ఐ

పరస్పర విభేదాలు ఎన్ని ఉన్నప్పటికీ నియంత్రుత్వ, మతతత్వశక్తులకు వ్యతిరేకంగా పోరాడడానికి, హింసాత్మక చర్యలను విపరీతించడానికి ప్రజలు ప్రతినబూనాలని దేశీయాంగశాఖమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రజలు ఇలాచేస్తే ప్రజాస్వామ్యం లక్ష్యాలను సాధించడంకష్టమేమీకాదని ఆయన అన్నారు.

"ప్రజాస్వామ్యంవుందా లేదా అనే అంశంపై ఆకాశవాణి ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో వివిధ రాజకీయ సమస్యలు చేస్తూ, మనదేశంలో ప్రజాస్వామ్యం ఒక జీవన విధానంగా స్థిరపడిపోయినదని శ్రీ చవాన్ అన్నారు.

ఈచర్చాగోష్ఠిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి అర్థవిశ్వాసం పెంపొందించుకోవడం అవసరమని శ్రీ చవాన్ అన్నారు. మనదేశంలో ఇప్పటికీ చాలామంది విద్యావిహీనులుగానే ఉన్నప్పటికీ, తమ ప్రతినిధిగా ఉండదగినవారిని నిర్ణయించుకొనే విషయంలో వారి విచక్షణాశక్తికి కొరతలేదని ఆయన అన్నారు.

మనదేశంలో ప్రజాస్వామ్యం ఒక జీవన విధానంగా స్థిరపడి పోయినదన్న శ్రీ చవాన్ అభిప్రాయంతో వివిధ పార్టీల నాయకులు ఏకీభవించారు.

ఈచర్చాగోష్ఠిలో శ్రీ ఎస్. ఎస్. ద్వివేది (పి.యస్.పి), శ్రీ ఎమ్.ఎల్. సోంధి (జ.సం.), శ్రీ దత్తా భాయి పటేల్ (స్వ), డాక్టర్ రామసుభాగ్ సింగ్ (కాం) శ్రీ ఎస్. పి. చటర్జీ (ఇం), శ్రీ పి.కె. వాసుదేవన్ నాయర్ (మి.క.), శ్రీ ఎస్ పెరియన్ (డి.ఎమ్.కె) శ్రీ ఆనందన్ నంబియార్ (అ.క.) శ్రీ గౌర మురహరి (ఎస్.ఎస్.పి) శ్రీ జి. బి. కృపలానీ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య సిద్ధాంతాలు అభివృద్ధి పొందడానికి అనువైన వాతావరణం ఏర్పడాలంటే దేశంలో తలఎత్తుతున్న నియంత్రుత్వ శక్తులను అణచివేయక తప్పదని శ్రీ చటర్జీ పొచ్చరించారు.

ఒక పార్టీ సభ్యులు ఆ పార్టీ, వదలి మరొక పార్టీలో చేరడం రాజకీయ అస్థిరత్వానికి దారితీస్తుందని, రాజకీయ పార్టీలన్నీ కలిసి ప్రవర్తనా నియమావళిని రూపొందించడం అవసరమని ఆయన సూచించారు.

ఎన్నికలలో గెలవడానికి కులతత్వాన్ని సాధనంగా ఉపయోగించుకోనే వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని ప్రకటించాలని శ్రీ కృపలానీ చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో వివిధ పార్టీల ప్రభుత్వాలు ఉండడానికి అవకాశమివ్వడం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో ఒక నూతన ప్రయోగమని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ అన్నారు.

ప్రజాస్వామ్య సత్ఫలితాలు నిజంగా అనుభవంలోనికి రావాలంటే పత్రికా రంగానికి సంపూర్ణ స్వేచ్ఛ అవసరమని, ప్రజాస్వామ్య పెంపుదలలో పత్రికా స్వాతంత్ర్యం ప్రధానావసర విషయమని శ్రీ దహ్యాభాయి పటేల్ అన్నారు.

కేరళ మున్సిపల్ ఎన్నికలు వాయిదా

త్రివేంద్రం, ఆగస్టు 20

కేరళలో మున్సిపల్ ఎన్నికలు వాయిదా వేయడం జరిగింది. ఇప్పటి మున్సిపల్ కౌన్సిళ్ళ పదవీకాలాన్ని పొడిగిస్తూ ఒకటి రెండు రోజులలో ఆర్డినెన్స్ జారీకాగలదని స్థానికపాలనా సంస్థల శాఖమంత్రి శ్రీ టి. కె. దివాకరన్ నేడు ప్రకటించారు. ఈ ఎన్నికలు సెప్టెంబర్ 29 లోగా పూర్తి కావలసి ఉన్నది.

బెంగాల్ ముఖ్యమంత్రిపై అతివాద కమ్యూనిస్టు పార్టీ పత్రిక విమర్శ

కలకత్తా, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

బెంగాల్ ముఖ్యమంత్రి, హోమ్ శాఖ మంత్రి అయిన శ్రీ అజయ్ ముఖర్జీని అతివాద కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పీపుల్స్ డెమోక్రసీ" నేడు అత్యంత నిశితంగా విమర్శించింది.

ముఖ్యమంత్రివర్గ నిర్ణయాలకు లిన్నంగా వ్యవహరిస్తూ పోలీసులు నిర్బంధకాండ అమలు జరుపడానికి అనుమతిస్తున్నారనీ, దారితప్పిన ఖరీ ఫలితంగా నక్సల్‌బారి అంశం పోలీసు లిఖితంగా మారినదనీ ఆ పత్రిక విమర్శించింది.

రాష్ట్రంలో పోలీసు కాల్పులు పెరగడానికి నిర్వహణలోపమైపోయాయనీ కూడా ఆ పత్రిక విమర్శించింది.

అసెంబ్లీ రానున్న సమావేశకాలంలో 'కూలిదండు' ప్రదర్శన

వినతిపత్రం సమర్పణకై 10 వేల మంది వ్యవసాయ కార్మికులు తరలివచ్చే సంకల్పం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 20

రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశం జరిగే సమయంలో రాష్ట్రంలోని వ్యవసాయ 'కూలిదండు' సుమారు 10 వేల మంది రాష్ట్ర అసెంబ్లీ వరకు ఊరేగింపుగా వెళ్ళి తమ కోర్కెలను తెలియజేస్తూ ఒక మహావిజ్ఞాపన పత్రాన్ని శాసనసభకు సమర్పిస్తారని రాష్ట్ర వ్యవసాయ కూలీల సంఘ కార్యదర్శి శ్రీ బి. ఎల్లమందారెడ్డి నేడు ఇక్కడ వెల్లడించారు.

శ్రీ ఎల్లమందారెడ్డి నేడు ఇక్కడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయకూలీల సమస్యలు ఇబ్బందులను ప్రస్తావించి వారు తమ మహా విజ్ఞాపన పత్రంలో పేర్కొన్న కోర్కెలలో వ్యవసాయ కూలీల వేతనాలను ఎనిమిదిగంటల అందుబాటులో వున్న బంజరు భూములను తమకు మంజూరు చేయాలనీ ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ ఆహార ధాన్యాలను రాయితీ ధరలద్వారా సరఫరా చేయాలని కోరుతూ తాగన్నారాయణ వ్యవసాయకూలీల రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించే విజ్ఞాపన పత్రం ఐదు లక్షల సంతకాలుఉంటాయని శ్రీ ఎల్లమందారెడ్డి పేర్కొన్నారు. భూసంస్కరణలను అమలు పరచడంలోనూ బంజరు భూములను వ్యవసాయ కూలీలకు పంపిణీ చేయడంలోను ప్రభుత్వం విఫలమైనదన్నారాయన. బినామీ పట్టాదారులకు లాభం చేకూర్చడానికై బంజరు భూములను పొగుచేసుకొంటున్న పేద వ్యవసాయ కూలీలను భూములనుండి ఖాళీచేయిస్తున్నట్టు శ్రీ రెడ్డి తెలిపారు. భూమిని దున్నుకొంటూ దాని ఫలసాయంపై జీవిస్తున్న వ్యక్తి వ్యవసాయ కూలీయేనని ఆయన సమస్య పరిష్కారానికి జరిగే కృషిలో అతను నిర్వహించే పాత్ర అత్యంత ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుందని శ్రీ ఎల్లమందారెడ్డి చెప్పారు.

మొరార్జీదేశాయి నగోయా ప్రయాణం

టోక్యో ఆగస్టు 20 (రాయిటర్)

భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి పశ్చిమజపాన్ మధ్య భాగంలోనున్న నగోయాకు సైకిళ్ళలో వెళ్ళారు. అంతకుముందు ఆయన ఉత్తర భాగంలోని ప్రాకృతిక రమణీయ దృశ్యాలను ఆకర్షణీయమైన హెలికాప్టర్‌లో రెండురోజులు గడిపివచ్చారు.

నేటిరాత్రి అయన నగోయాలో గడపనున్నారు. రేపు ఉదయం అక్కడికి ఈశాన్యంగా పర్వతమధ్యాన్నం జపాన్ పరిశ్రమల శాఖ మంత్రి రేడియోమీటర్ కండువడం చర్చలు ప్రారంభిస్తారు.

ఎనిమిదిరోజులపాటు జపాన్ పర్యటనకువచ్చిన శ్రీ దేశాయి [illegible] ఆదివారం నాడు [illegible] ఉపయోగించారు.

రష్యన్ పౌరులతో చైనా దౌత్యాధికారుల వాదోపవాదాలు

మాస్కో, ఆగస్టు 20 (రాయిటర్)

ఆదివారం గడుస్తూ వాహనాలకై చైనీయులుదరిన అనుగురు చైనీస్ దౌత్యాధికారులకు, సోవియట్ పౌరులకు మధ్య వేడిక్కడ తీవ్ర వాదోప వాదాలు సాగాయి.

చైనీయులు మావో చిత్రపటం పతాకాలను ధరించి తమ ప్రదర్శనలు నిర్వహించారు. సుమారు 100 మంది సోవియట్ పురుషులు, స్త్రీలు ఎదురైనారు.

ఒకవాహనం పోలీసులోని రిపబ్లికాయ వీధిలోని కార్యాలయంపై రెండుగాజు రాళ్ళు. సోవియట్ పౌరులు చైనీయుల రాళ్ళదాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సోవియట్ పౌరులు ఈ రోజు దౌత్యాధికారులను కలిశారు.

ఈ వ్యవహారం ప్రభుత్వ కమ్యూనికేషన్ కేంద్రం చేపడదనీ, పైన పేర్కొన్న సంఘటనల గురించి రష్యా ప్రభుత్వం పరిశీలిస్తానని చైనా [illegible] తెలుపుతుందని [illegible]

[illegible] ఉపప్రధాని శ్రీ దేశాయి [illegible] సమావేశం నాడు [illegible] ఉపయోగించారు.

మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు అభ్యర్థులవిషయమై కాంగ్రెసుపార్టీలో విభేదాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

నగర మేయర్ ఎన్నికలు దగ్గరపడుతుండడం దృష్ట్యా మునిసిపల్ కాంగ్రెస్ పార్టీలో పార్టీవిభేదాలు, ఒత్తిడులు ఎక్కువవుతున్నట్టు కనిపిస్తున్నది.

ఒక వర్గంగాని, పరాల కలయిక దృష్ట్యాగాని ఒత్తిడిచేస్తూ, ఎత్తుగడలు వేస్తూతమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి జరిగే ప్రయత్నాలనుగురించి తెలిసినవారిని కదిలిస్తే, ప్రదేశ్ కాంగ్రెస్ స్థాయిలోనున్న విభేదాలు మునిసిపల్ కాంగ్రెస్‌లో కూడా ఉన్నాయని తెలుస్తుంది.

ఇటీవల విషయం మేమిటంటే మునిసిపల్ కాంగ్రెస్ పార్టీలోని అధికారులు పరంలోనే [illegible] ఉపవర్గాలున్నాయని తేలుతున్నాయి. ఈ మూడు ఉపవర్గాలకు అధికారం వర్గంలోని ముగ్గురు మంత్రులు నాయకత్వం వహిస్తున్నారని అంటున్నారు.

కార్పొరేషన్‌లోని మొత్తం 94 మంది సభ్యులలో కాంగ్రెస్ సభ్యులు 60 మంది ఉన్నారు. వీరిలో 17 మంది తిరుగుబాటుదారులని అంటున్నారు.

మేయర్ ఎన్నికలలో అధికారవర్గంలోని ఈ మూడు ఉపవర్గాలవారూ గత మూడు సంవత్సరాల నుండి పోటీగా ఉన్నారని కాంగ్రెస్‌లోనే కాని ఒక ప్రముఖ తిరుగుబాటు నాయకుడు అంటున్నారు. ఇప్పటికే అన్నదు మేయర్లు, ప్రస్తుత మేయర్ ఈ మూడు ఉపవర్గాలలో ఏదో ఒకదానికి చెందినవారేనని ఆయన అంటున్నారు.

ఈసారి మేయర్ పదవి తమ ఎన్నికకు అభ్యర్థులను తిరుగుబాటుదారులు కూడా నిలుపుతున్నారు. అయితే స్వల్పమైన వర్గ తగాదాలకు అతీతులు [illegible]

(మిగతా పేజీలో)

వేజ్ బోర్డుకన్నా విశ్వసనీయమైన యంత్రాంగంకొరకై అన్వేషణ

పర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహాసభలో అధ్యక్షుడు భూషణరావు సూచన

వాగపూర్, ఆగస్టు 20 (పి.టి.ఐ)

పత్రికా పరిశ్రమ రంగంలో పనిచేసే వారి న్యాయమైనజీతాలు సాధించుకోవడానికై వేజ్‌బోర్డులకన్నా "విశ్వసనీయమైన యంత్రాంగం" గురించి యోచించ వలసిందిగా అఖిల భారత పర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. భూషణరావు నేడిక్కడ జర్నలిస్టులకు సూచించారు.

అట్టి యంత్రాంగమే దైనా సూచించడంలో జర్నలిస్టులు కృతకృత్యులైన పక్షంలో తదితర రంగాలలోని ఉద్యోగులకు, పనివారికికూడా ఆశాజనకంగా కాగలదని ఆయన అన్నారు.

వేడిక్కడ ప్రారంభమైన పర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 13వ వార్షిక మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, పర్కింగ్ జర్నలిస్టుల వేజ్‌బోర్డు నిర్ణయాలు చేయడంలో అనుసరించిన వైఖరిని ప్రస్తావించి, బోర్డు వ్యవహరించిన సరళి, నిర్ణయాలు గైకొన్న తీరు జాగ్రత్తగా పరిశీలించవలసిందని కేంద్ర ప్రభుత్వానికి శ్రీ భూషణరావు విజ్ఞప్తి చేశారు. వేజ్‌బోర్డును తప్పుపట్టడం తన ఉద్దేశం కాదనీ, కాని అట్టి పరిశీలన వల్ల, కేవలం వేజ్‌బోర్డును నియమించి, ఆశించిన లక్ష్యాలు చాటికి పోవనగూడ గలవని ఆశించినందువల్ల ప్రయోజనం లేదనే విషయం ప్రభుత్వానికి విదితం కాగలదనీ శ్రీ భూషణరావు అన్నారు.

జర్నలిస్టు కోర్కెలలో ముఖ్యమైన వాటన్నిటిని వేజ్‌బోర్డు టర్నింగ్ ద్వారా కొన్ని సందర్భాలలో అధ్యయనం ఓటు ద్వారా తోసిపుచ్చినదని ఆయన అన్నారు. ఈపరిస్థితులదృష్ట్యా వేతనాల చెల్లింపు సవరించే నిమిత్తం మరొక వేజ్‌బోర్డును నియమించవలసిందనీ, భవిష్యత్తులో ప్రభుత్వాన్ని అభ్యర్థించడం అర్థరహితం కాగలదని ఆయన అన్నారు.

ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీతో, జర్నలిస్టుల [illegible] సంప్రదించి [illegible] ఆయనకు [illegible] ఆయన అన్నారు.

"ఆర్థిక సమస్యలు చర్చలతో [illegible]

వేజ్ బోర్డు తుది నిర్ణయాలు గైకొనే వేళలో అవలంబించిన పద్ధతిలోని యాదృచ్ఛికమైన అంశానికి రావు ఉండదని ఆయన అన్నారు.

తమ ప్రయోజనాల సాధనకై జర్నలిస్టులు తలిపెట్టే పోరాటాలు అఖిల భారత పర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. భూషణరావు నేడిక్కడ జర్నలిస్టులకు సూచించారు.

అఖిల భారత పత్రికాసిబ్బంది సమాఖ్యలతో సన్నిహిత సహకారంతో పాటించాలని ఆయన ఉద్బోధించారు.

"అందోళన, అలజడి తొలగించి మన్నికతనుసెలకొల్పి, పరిశ్రమక్రమబద్ధంగా పురోగమింప చేయాలని యాజమాన్యం కూడా ఆశ్రయించి నప్పుడే యజమాన్యం చర్చలకు ఒప్పించకలుగుతారనీ ఆయన వివరించారు.

జర్నలిస్టుల వేజ్ బోర్డు కార్యక్రమం ముగించడానికి మూడేండ్లు పట్టినదనీ, దాని నిర్ధారణలో "సామమాత్రపు తాత్కాలిక సహాయాన్ని" అయినా పత్రికా సంస్థలు సిబ్బందికి చెల్లించలేదనీ, వేతనాల స్కేళ్ళ విధంగా రూపొందించారనే కానికన్నా పత్రికాసమైన సమస్యలు కొన్నిటిని నిర్ణయించడంలో వేజ్‌బోర్డు అవలంబించిన పద్ధతి "విస్మయం" కలిగిస్తుందని శ్రీ భూషణరావు అన్నారు.

"పరిశ్రమ వాస్తవ పరిస్థితులు, దీని అభివృద్ధి, అస్థికంగా పెరుగుదల, వేతనాలు చెల్లించే విషయంలోగల స్తోమత మొదలైన విషయాలను వేజ్ బోర్డు దృష్టికి తీసుకురావడానికి పనం చేసిన యంత్రాలన్నీ నిష్ఫలమైనవి. తుదిదశలో ఈ సమస్యలను వోటుద్వారా నిర్ణయించారు. వాస్తవ పరిస్థితులు సుప్పష్టంగాఉన్నా, వోటింగ్‌కన్నా న్యాయం చేకూర్చడం అవశ్యమైనసందర్భాలలో సైతం వారు వోటింగ్ ద్వారానే సమస్యలను నిర్ణయించారు" అని ఆయన అన్నారు.

సిబ్బంది గురించి తమ కర్తవ్యభావన

(సుగతా పేజీలో)

అరబ్ రాజ్యాలలోని పశ్చిమ దేశాల నూనె కంపెనీల జాతీయం

బాగ్దాద్ సమావేశం అంగీకరించిన సూచన

బీరుట్, ఆగస్టు 20 (ఎ.పి)

అమెరికా, బ్రిటన్‌లపై గైకొనవలసిన చర్యల గురించి అరబ్ రాజ్యాల ఆర్థికమంత్రులునున్న బాగ్దాద్‌లో చర్చలు జరిపారు. అరబ్ రాజ్యాలలోని అమెరికా, బ్రిటిష్ చమురు కంపెనీలను క్రమంగా వశపరచుకోవాలని ఆ సమావేశం అంగీకరించినట్టు వార్తలు వ్యాపించాయి.

అమెరికా బ్రిటన్‌లపై కఠిన చర్యలు గైకొనే విషయంపై ఈ సమావేశంలో అంగీకారం కుదరక పోతే చిక్కులతో కూడిన తీర్మానాలను అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభకు పంపుతారని తెలుస్తున్నది. ఆ శిఖరాగ్ర సభ ఈ నెలాఖరులో కానీ వచ్చే నెల ఆరంభంలో కానీ జరగవచ్చు.

శిఖరాగ్రసభ పూర్తి అయిన అనంతరం ఆర్థిక వ్యవహారాల మంత్రులు మళ్ళీ సమావేశం కావచ్చు.

అమెరికా బ్రిటన్‌లకు చెందిన చమురు కంపెనీలను క్రమంగా స్వాధీనపరచుకోవాలని, ఈ సమావేశంలో అంగీకారం కుదరడంవల్ల అరబ్ రాజ్యాలలోని హామపక్ష, మితవాద వర్గాలమధ్య విభేదాలు ఏర్పడే పరిస్థితి తప్పిపోయిందని ఇరాక్ రాజధాని బాగ్దాద్‌నుండి ఇంకనుముందు వచ్చిన వార్తాలద్వారా తెలిసింది.

హామపక్ష ప్రభుత్వాలకిల ఇరాన్, ఆల్జీరియా సిరియాలపై పెంటనే చమురు కంపెనీలను జాతీయంచేయాలని ఒత్తిడి తెచ్చాయి.

చమురు సరఫరాను మూడు నెలల పాటుపూర్తిగానిలిపివేస్తేపశ్చిమయూరప్ రాజ్యాలకు అప్పుడు తెలిసివస్తుందని, దీనివల్ల ఆక్రమిత ప్రాంతాలనుండి వైదొలగవలసినదిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తెస్తాయని ఇరాన్ వాదిస్తున్నది.

అమెరికా, బ్రిటిష్ బ్యాంకులలో అరబ్ రాజ్యాలకు చెందిన వాటినన్నిటినీ వాపసు ఇవ్వవలసిందిగా కూడా ఇరాన్ వాదిస్తున్నది. ఆ వాదనను సిరియా, అల్జీరియాలు పూర్తిగా బలపరుస్తున్నాయి.

రాచరిక వ్యవస్థకల సౌదీఅరేబియా తదితర దేశాలు మాత్రం చమురు సరఫరాపై సంపూర్ణ నిషేధం విధించాలనే సూచనకు అంగీకరించలేదు.

యుద్ధవస్తువులకూ అభివృద్ధికార్యక్రమాలకూగానూ 10 కోట్ల స్టెర్లింగ్ పౌండ్ల పెట్టుబడితో ఒక నిధిని ఏర్పాటు చేయాలని ఐదు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో కువాయిట్ ఒక ప్రతిపాదన చేసింది.

అయితే ఇరాన్ సూచించిన చమురు సరఫరా నిషేధం, అమెరికా, బ్రిటిష్ కంపెనీల జాతీయకరణపైనే బాగ్దాద్ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

సమావేశం పరిశీలిస్తున్న అంశాలలో అన్నిటికంటే ప్రధానమైనది ఇరాన్ ప్రతిపాదనేనని, దానిని తాము బలపరుస్తామనీ ఈజిప్టు ఆర్థిక మంత్రి బాగ్దాద్ నుండి అన్నట్టు బాగ్దాద్ పత్రిక ఒకటి పేర్కొంటుంది.

ఇరాన్ ప్రతిపాదనను కనక అమలు పరిస్తే ఇజ్రాయిల్‌దురాక్రమణను తప్పికొట్టడానికి, దురాక్రమణదారులను నిర్మూలించడానికి సరియైన మార్గం లభించినట్టవుతుందని ఆయన అన్నారు.

యూనాన్ రాజధాని కున్‌మింగ్‌పై మావో సేనలకు తీవ్రనష్టాలు

తైపే, ఆగస్టు 20 (ఎ.పి)

ఉత్తర వియత్నాంకు, లావోస్, బర్మాలతో సరిహద్దుగల యునాన్ రాష్ట్రంలో అరాజక పరిస్థితులు ఏర్పడి కమ్యూనిస్టు సైన్యం అదుపు తప్పి పోయినదని తెలిసింది.

ఈ వార్తలను రహస్యవాహినులద్వారా అందినదని తైవాన్ అధికార కేంద్ర వార్తాసంస్థ ప్రకటించింది.

యునాన్ రాజధాని కున్‌మింగ్‌లో చాలా ప్రమాదకర పరిస్థితి ఏర్పడినదని ఈ వార్తాసంస్థ తెలియచేసినది.

ఆగస్టు 9వ తేదీన కున్‌మింగ్ వీధులలో ప్రజలు మావోసేనలకు వ్యతిరేకంగా లేచినట్లు దాడిచేశారని ఈవార్తాసంస్థ ప్రకటించినది.

అతరువాత నాలుగు రోజులకు మావో సైనిక కేంద్రాలు రెండింటిపై మావో వ్యతిరేకులు దాడిచేశారని ఈ వార్తాసంస్థ తెలిపినది

తీవ్ర యుద్ధం జరుగుతున్నదని, జననష్టం కూడా తీవ్రంగానే జరిగినదని ఈ సమాచారం తెలియ చేసినది.

ఐదుగురు పౌరులను మిజోలు అపహరించిన ఉదంతం

ఇంఫాల్ ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

ఒక పోలీసు కానిస్టేబుల్‌తోసహా ఏడుగురువ్యక్తులను ఈ మాసారంభంలోకి-మిజో విద్రోహులు అపహరించి తీసుకుపోయారని అధికార పూర్వకంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఛర్ చాందీపూర్ సబ్ డివిజన్‌లోని తాయ్ సాంగ్, సాటాలుంబూరిలా గ్రామంలో 60 మంది ఎర్రోహులు తిరుగుతుండడం కనిపించింది.

రెడ్‌గార్డ్ దాడిలో రష్యాదౌత్యాధికారులకు తీవ్రమైన గాయాలు

మాస్కో, ఆగస్టు 20 (యుపిఐ)

పెకింగ్‌లోపని చేస్తోన్న సోవియట్ దౌత్యకార్యాలయంపై రెడ్‌గార్డ్స్ దాడి జరిపి దగ్ధం చేయడానికి యత్నించిన సంఘటనలో పలువురు దౌత్యాధికారులు తీవ్రంగా గాయపడ్డారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

సోమవారంనాడు, గురువారంనాడు "ప్రత్యేకంగా రప్పించిన గుండాలు" తమ రాయబార కార్యాలయంపై దాడి చేసి, రికార్డులు, ఫర్నిచర్, మోటారు కార్లు దగ్ధంచేశారనీ, మావోచిత్రాలను తగులపెట్టారనీ ప్రావ్దా పేర్కొన్నది.

నగరంలో నీటి పన్ను హెచ్చింపు పట్ల నిరసన

హైదరాబాద్, ఆగస్టు 20 ఎ.ఎన్.ఎస్

నగరంలో నీటి పన్నును హెచ్చించడం పట్ల నిరసన తెలుపుతూ వాటర్ వర్క్సు మంత్రికిలాగాపురా పార్టీవ్యులు ఒక మెమొరాండం సమర్పించారు

పంచాంగం

సోమవారం అగస్టు 21

స్వస్తి శ్రీచాంద్రమాన స్వభ గతాబ్ద సంవత్సరం శ్రావణ కృష్ణపాడ్యమి ఉదయం గం 8-51 నిముల వరకు ఆదుపరి విదియ శతభిషం సాయంత్రం గం4-37 నిముల వరకు తర్వాత పూర్వాభాద్ర. వర్జ్యం రాత్రి గం 11-35 నిముల నుండి గం 1-20 నిముల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము. ఉదయము క్షౌరాదిగమనంబంధి విషయములకూ, కొత్త వ్యాపారముల ప్రారంభములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛ లేవనకూ, గృహప్రవేశాదియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్నం సాయం సమయములు బహిరంగసభలకూ, స్పీకులేక్షణకూ ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ వ్యాపారపు ఒప్పందములకూ విలువైన వస్తువులు కొనుగోలుకూ శుభము.

వ్యాపార రంగము:- పెండ, బంగారు ముఖ్యం, ప్రత్తి. జనపనార. స్థానులు షేర్లధరం హెచ్చును. సూనపెలు, మూలగింజలు యథాతథముగా నుండును.

భారత, గ్రీస్ దేశాలమధ్య వాణిజ్యాభివృద్ధికి అవకాశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

గ్రీస్, భారతదేశాలు ఆర్థికపరిస్థితి ఆధారంగా సహకరించుకునేందుకూ, ఇరుదేశాలమధ్య పరస్పర వాణిజ్యాలను పెంపొందించేందుకూ అవకాశాలున్నాయని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ యువరాజ్ సింగ్ సూచించారు. మన దేశంలో గ్రీస్ రాయబారిగా పదవీ విరమణ చేస్తున్న శ్రీ జాన్ ఫరాంట్జ్ గౌరవార్థం మొన్నరాత్రి అశోక హోటల్‌లో ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ సింగ్ చరిత్రలో ఏనాటినుంచో గ్రీస్, భారతదేశాలమధ్య ఉంటూవస్తున్న సుదీర్ఘ సాంస్కృతిక సంబంధాలను గురించి పేర్కొన్నారు. ఈరెండు దేశాలూకూడా, రెండు గొప్పసంస్కృతులను నిలయాలని అభివర్ణించారు. అలెగ్జాండర్ ద్వారా మనకు సంక్రమించిన కళా సంస్కృతుల గురించి ప్రస్తావిస్తూ శ్రీ సింగ్ గ్రీస్ ఏకవు ప్రపంచ సాంస్కృతికి ప్రతినిధిగా అయినందుకు సంతోషపడుతున్నాడు భారతదేశ చరిత్రపైన అలెగ్జాండర్, చెరగని ముద్రవేశారని చెప్పాడు. గ్రీస్, భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పటిష్టంచేయడానికి నీలుగా, శాస్త్రజ్ఞులను మేధావులనూ, విద్యార్థులనూ, ఈ రెండు దేశాలూ ఒకదానికొకటి పంపుకుంటూ ఉండవచ్చునని సూచించారు శ్రీ సింగ్.

శ్రీ ఫరాంట్జ్ మాట్లాడుతూ, ఉపగ్రహాలకూ వైదొలకూ ప్రపంచనాలకూ ఎంతో పోలిక కన్పిస్తుందన్నారు. అలెగ్జాండర్, నిజానికి భారతదేశాన్ని "జయించలేదని" గ్రీస్ భారతదేశాలను పరస్పరం చెరువకు తెస్తారనీ ఈ రెండు దేశాల సంస్కృతుల మేళవింపుకు ఆయన చాలా వరకూ బాధ్యుడనీ అన్నారు.

కె. ఎల్. రావు పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 20

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదల మంత్రి డా. కె. ఎల్. రావు ఆగస్టు 28న మధ్యాహ్నం 3-45 గం.లకు విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తారు. అదే రోజు సాయంకాలం 4-30 గంటలకు ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

ఈజిప్టులో సోషలిస్టు అనుకూల, వ్యతిరేక వర్గాల వాదోపవాదాలు

కైరో, ఆగస్టు 20

ఆస్తుల స్వాధీనకరణ శాసనాన్ని సవరించేసి సోషలిస్టు పథకంనుండి తిరోగమనం సాగిస్తు అమెరికాతో అంగీకారానికి రావలసే పర్యవసానాలు ఏవైనప్పటికీ ముందు చేపట్టిన సోషలిస్టు పథకాన్నే అనుసరించాలనే వర్గానికి మధ్య నేడు ఈజిప్టులో తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నట్టు పరిశీలకులు తెలియజేస్తున్నారు.

సోషలిస్టు పథాన్నిపట్టడం న్యాయపాలనా పునరుద్ధరణని తిరోగమించినవారు వాదిస్తుండగా, పలువురు పాలకప్రముఖులూ దానాహామీదమేఅవాదపు లోని అంతర్యమేని సోషలిస్టు లను మాటలు నిరసిస్తున్నారు.

ఉభయవర్గాల వాదనలూ ఇక్కడి పత్రికలలో ప్రచురితమవుతున్నాయి.

నాసర్ మాత్రం ఇంతవరకూ తన అభిప్రాయాన్ని ప్రకటించలేదు ఆయన ఏ వర్గంతో పరిశీలిస్తున్నదీ ఇంకనూ తెలియలేదు. ఏమార్గాన్ని అనుసరించాలనే దానిని నిర్ణయించే ముందు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఉపక్రమించే ఈయత్నాన్ని నాసర్ బలపరుస్తున్నట్టు కనిపిస్తున్నది సూయజ్ కాలువ ఎడమ ఒడ్డుపై ఇజ్రాయిల్ సేనలు ఇంకా నిలచే ఉండడంవల్ల అమెరికాతో అంగీకారానికి రాకపోతే ఏర్పడే ప్రమాదం ఈజిప్టు ప్రజలకు బోధపడుతూనే ఉన్నది.

అయితే అమెరికాతో ఎట్టి రాజీ పనికిరాదనీ, ఏది ఏమైనప్పటికీ ఆక్రమిత ప్రాంతాలనుండి దురాక్రమణ దారుని తరిమికొట్టాలనేదే ప్రజాభిప్రాయం, రాజీ కుదుర్చుకోవాలనే అల్పసంఖ్యాక వర్గం కూడా శక్తివంతంగా ఉన్నది.

కార్మికులు, కర్షకులలో సహా మామూలు ప్రజానీకంలో ఆధ్యక్షుడు నాసర్‌కే పూర్తి మెజారిటీ ఉన్నది.

అరబ్ సోషలిస్టు యూనియన్ అగ్రనాయకులలో కొంతమందిని ఈవలకే తరలించేశారు. సోషలిస్టు యూనియన్ కేంద్ర కమిటీని ఏర్పాటు చేస్తున్నారు ఈజిప్టు విధానాలను నిర్ణయించే అధికారం ఉండే అ కమిటీ సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటించవచ్చని తెలుస్తున్నది

'మదూరి నరసింహారావు కాలనీ' సంఘ ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 20

శ్రీ అంగర వాండు అధ్యక్షతన శ్రీ మంగళ సుబ్రహ్మణ్యేశ్వరాలయ సమావేశం ఈరోజు ఉదయం జరిగింది. సమావేశంలో "మదూరి నరసింహారావు కాలనీ, బాలానగర్, హైదరాబాద్" అని సంఘానికి నామకరణం చేశారు ఈ సంఘ కార్యవర్గి సభ్యులుగా క్రింద పేర్కొన్న వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ కె.ఎస్. నారాయణ (ఎమ్.ఎల్.ఎ) అధ్యక్షుడుగాను శ్రీరుమాళ్ళ నారాయణ ఉపాధ్యక్షుడుగాను శ్రీదుబ్బాక యాదగిరి, కోశాధికారిగాను శ్రీఅనంతుల పూర్ణానందం, కార్యదర్శిగాను

శ్రీయుతులు సోముల బాలయ్య, పులి మురహరి, బెజుగం రాఘవులు, నాగం కృష్ణ, పి. మోహన్, ముస్త్యాల భూమయ్య, జె.ఎస్. కృష్ణమూర్తి, డి. నారాయణ, ఎం. పండరినాథ్, అన్నం విశ్వనాథం సభ్యులుగా ఎన్నికైనారు.

ఎన్నికైన ప్రజాప్రతినిధులు పార్టీలను మార్చిన ఫలితంగా వివిధ రాష్ట్రాలలో పరిణామాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెసే ప్రభుత్వాల పతనానికి రాజస్థానులో కాంగ్రెసేతరపార్టీల ప్రభుత్వ స్థాపనానాయత్న వైఫల్యానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు పార్టీలు మార్చడమే కారణమైనా దేశం మొత్తం మీద ఆ విధంగా పార్టీలు మార్చిన వారి సంఖ్య బహుస్వల్పం.

పార్లమెంటులో ఇద్దరు ఒకరు స్వతంత్రపార్టీ మరొకరుఇండిపెండెంటు సభ్యులు మాత్రమే కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెసును వదలివెళ్ళినవారెవరూ లేరు.

అస్సామ్, ఒరిస్సా, కేరళ, మహారాష్ట్ర, మద్రాస్ రాష్ట్రాలలో సభ్యుల పార్టీ మార్పిడి అసలే జరగలేదు. బెంగాల్‌లో మాత్రం ఒకరిద్దరు పూర్వపు పార్టీవదలి మరో పార్టీలో చేరారు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ పరిస్థితి కూడా అంతే

మంత్రివర్గాలే మార్చివేయడానికి తగినంత పెద్దయెత్తున సభ్యులుపార్టీలు మార్చడం అనేది హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో మాత్రమే సంభవించింది

ఆంధ్రప్రదేశ్‌లో విచిత్ర పరిస్థితి

ఇక ఆంధ్రలో పరిస్థితి విచిత్రమైనదని చెప్పవచ్చు ఇండిపెండెంట్ సభ్యులు అసెంబ్లీకి పెద్దసంఖ్యలో ఎన్నికైనారు అధికారపక్షంలో మిత్రుల బలాబలాలు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పరిణమిస్తే పెంటనే దగినంతమంది ఇండిపెండెంట్లను కాంగ్రెస్‌లో నెట్టుటానికి అవకాశం ఉన్నది. అసెంబ్లీలో కాంగ్రెసు బలం 17 మంది ఇండిపెండెంట్లను చేర్చుకొన్న కలుపగా 184కు పెరిగింది

ఈ పార్టీలు మార్చడంఅనేది కేవలం కాంగ్రెసు పరిమితం అనుకోనవసరం లేదు. స్వతంత్రపార్టీ వంటి ప్రతిపక్షాల నుండికూడా కొందరు సభ్యులు వైదొలగి ఉండవచ్చు అని పుకారు లేదు. కాంగ్రెసునుండి వైదొలగిన సభ్యులు ఏ పార్టీలోనూ చేరకుండాపోవచ్చు. శాసనసభలలో జనతాకాంగ్రెసు, క్రాంతిదళ్ వంటి ఏ పార్టీలో ప్రత్యేకవర్గంగా ఏర్పాటుచేసుకొన్నారు.

ప్రతిసభ పార్టీలనుండి బయట పడినవారు సాధారణంగా కాంగ్రెసులోనే చేరుతున్నారు. ఉత్తర కమ్యూనిస్టు పార్టీలలో సంటుకు ఇంతమంది సభ్యులు నిష్క్రమణలవేది జరగలేదు. మితవాద కమ్యూనిస్టు సభ్యుడొకరు పార్టీనుండి నిష్క్రమించినా తిరిగిపార్టీలోనేచేరారు.

వివిధ రాష్ట్ర రాజధానులలో ఈ సమస్య స్వరూపం, స్వభావాలనుగురించి యు. ఎన్. ఐ. ప్రతినిధులు పంపిన సమీక్షలు దిగువ వివరాలు తెలుపుతున్నాయి.

మధ్యప్రదేశ్

తదితర పార్టీలకు చెందిన శాసన సభ్యులు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసులో చేరడం రెండు నెలల క్రితం ప్రారంభమైనది. అయితే వారాంతంగా జరిగిన మూకఉన్మాదిగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నుండి సభ్యుల నిష్క్రమణ తత్ఫలితంగా మంత్రివర్గపతనంతో పూర్తవృత్తాంతమంతా మరుగున పడిపోయింది.

తొలుత 165 మంది సభ్యులు మాత్రమే కల లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టి బలాన్ని ఒక దశలో 175 వరకు పెంచుకొన్నది.

గత నెల 19వ తేదీన 36 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు పార్టీ నుండి వైదొలగి సంయుక్త విధాయక్ దళ్‌లో చేరారు.

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం ఏర్పడిన విప్పిట్ట మరిముగ్గురుకాంగ్రెస్ సభ్యులు అధికార పక్షంలో చేరారు. 296 స్థానాలు కల మధ్యప్రదేశ్ అసెంబ్లీలో సంయుక్త విధాయక్ దళ్ బలం ఇప్పుడు 167.

ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్‌లో రాజకీయవాదులు, శాసన సభ్యులు పార్టీలు మార్చడము అనేది అన్ని పార్టీలకుగల సామాన్య లక్షణమే అయినా గత ఏప్రిల్‌లో శ్రీ చరణ్ సింగ్ వాయకత్వాన 24 మంది శాసనసభ్యులు కాంగ్రెసునుండి నిష్క్రమించడం అప్పటికి18 రోజులక్రితమే అధికారంలోకి వచ్చిన మిశ్రా మంత్రివర్గ పతనానికి దారితీసింది.

కాంగ్రెసునుండి వైదొలగినవారు జనకాంగ్రెస్‌గా ఏర్పడినారు. శ్రీచరణ్ సింగ్ ముఖ్యమంత్రి అయినారు. ఏడు తరి దవళ్లపార్టీ ఇతరపార్టీలనుండి సమగ్రంగా సభ్యులు. 20 మంది ఇండిపెండెంట్లు జనకాంగ్రెస్‌లో చేరారు.

ఎన్నికైన శాసనసభ్యులలో శ్రీ లభాస్ అతిలో సహా నలుగురు సభ్యులు స్వతంత్రపార్టీ నుండి వైదొలగి ఇండిపెండెంట్లుగా వ్యవహరిస్తున్నారు

శాసనసభ గతసమావేశంలో మితవాద కమ్యూనిస్టు పార్టీనుండి వైదొలగిన శాసనసభ్యుడు తిరిగి పూర్వపు పార్టీలోనే చేరాడు.

రాజస్థాన్

44రోజులపాటు రాష్ట్రపతి ఏలుబడ అనంతరమే మొదటి వారంలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన అసెంబ్లీలో కాంగ్రెసు బలం 88 కాగా ఇప్పుడు అది 106కు పెరిగింది. కాంగ్రెసు సభ్యుడొకరు సంయుక్త విధాయక్ దళ్‌లో చేరారు.

11 మంది స్వతంత్రపార్టీ సభ్యులు ఇద్దరు జనసంఘ సభ్యులు, ఏడుగురు ఇండిపెండెంట్లు కాంగ్రెసులో చేరారు ఇందులో రజర్వుడు నియోజక వర్గాలనుండి ఎన్నికైనవారే అధిక సంఖ్యాకులు.

పంజాబ్

పంజాబ్‌లో ఇంతవరకు 14 మంది శాసన సభ్యులు ఒక పార్టీ నుండి మరి ఏదోఒక పార్టీకి మారడం జరిగింది. ఇందులో ఇద్దరు సభ్యులు రెండుసార్లు పార్టీ మారారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గురుబచన్ సింగ్‌కు ఒకే రోజున ఉదయం, సాయంత్రం, పార్టీ మార్చిన ఘనతదక్కింది.

కాంగ్రెస్‌నుంచి నిష్క్రమించిన ఏడుగురు సభ్యులలో ఆరుగురు మంత్రి పదవులు సంపాదించుకున్నారు.

ఎన్నికలైన వెంటనే అన్నిప్రతిపక్షాలు ఆరుగురు ఇండిపెండెంట్లు కలసి 55 మంది సభ్యులతో ఐక్య ప్రజాసంఘటన నకు చెందిన శ్రీ భజన్‌లాల్ అనే సభ్యుడు కాంగ్రెసులో చేరారు. స్పీకర్ ఎన్నికలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ఐక్యసంఘటన అభ్యర్థికి అనుకూలంగా ఓటు చేసి తదుపరి ఆ సదనంలో చేరారు. మరో ఇద్దరు కాంగ్రెస్ నుండి వైదొలగినా అందులో ఒకరు తిరిగి పూర్వపు పార్టీకే వచ్చారు.

చివరకు అవిశ్వాస తీర్మానంపై వోటింగ్ రోజున ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు అధికార పక్షంలో చేరారు. అందులో శ్రీ, గురుబచన్‌సింగ్ అనే రోజు మధ్యాహ్నపు నిరోధిత కాంగ్రెస్‌లో చేరారు.

ఈ విధంగా ఉభయపక్షాలవారు యథాస్థితిగా రంగులు మారుస్తూ, ప్రజాస్వామ్యాన్ని పాతమారుస్తున్నట్టు పరిస్పరరోపణలు చేసుకోవడం విశేషం.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల అనంతరం కొత్త శాసనసభ ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు అధికార పక్షమైన ఐక్యసంఘటనకు చెందినఐదుగురుసభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెసే సభ్యుడు లేనపుడా అధికార పక్షంలో లేరు.

పార్టీ మార్చిన వారిలో ముగ్గురు ముఖ్యమంత్రి పక్షమైన బంగ్లా కాంగ్రెసుకు చెందినవారు మిగిలిన ఇద్దరిలో ఒకరు జనసంఘ సభ్యుడు, మరొకరు ఇండిపెండెంటు సభ్యుడు.

ఈ పార్టీలు మారినసంఖ్య ఫలితంగా 284 మంది సభ్యులుకల అసెంబ్లీలో ప్రతిపక్షమైన కాంగ్రెసు బలం 137 నుండి 133కు పెరిగింది.

జీవిత భీమా వ్యాపార అభివృద్ధి అధికారులు ఉద్యోగ రక్షణ దినం

సెప్టెంబర్ 15న జరపడానికి నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

కనుపు భత్యం బోనస్, ఇంటి అద్దె అలవెన్సు మొదలైన వాటిపై నిర్ణయం కోసం సెప్టెంబర్ 20వ తేదీవరకు వేచి చూడాలని జీవిత భీమా ఉద్యోగ కార్యకర్తల జాతీయ కార్యవర్గం నిర్ణయించినది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ భీమా దేశం నేడు సమాప్తమైనది.

ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ తులసీ బోడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "ప్రస్తుతానికి ఏర్పాటు చేస్తున్నారు ఈజిప్టు విధానాలను నిర్ణయించే అధికారం ఉండే అ కమిటీ సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటించవచ్చని తెలుస్తున్నది

అఖిల భారత జీవిత భీమా ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. దేశాయి నేడు ప్రారంభోత్సవం చేశారు. రెండు రోజుల వరకు జరగే ఈసమావేశంలో 180మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

జీవిత భీమా వ్యాపారం పెరుగకపోవడానికి అభివృద్ధి అధికారులు కారణమని బ్రాంచి మేనేజర్లే బాధ్యులని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ బోడ అధ్యక్షత వహించారు అంతకు ముందు స్థానిక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎమ్. దండావతి స్వాగతం చెప్పారు హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. జి. బాలరాజ్, తూర్పు మండలం అధ్యక్షుడు శ్రీ రవిసేన్ జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డబ్ల్యు కాల్విట్, దక్షిణ మండలం కార్యదర్శి శ్రీ ఇ. కె. ఫిలిప్, ఉత్తర మండలం అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎమ్. సదన కూడా ప్రసంగించారు. స్థానిక శాఖ కోశాధ్యక్షుడు శ్రీ బి.పి. బ్రహ్మ పూర్‌కర్ వందన సమర్పన చేశారు.

ఈశాన్య రైల్వేలో దొంగలముఠా పట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ఈశాన్య రైల్వేలోని గోరఖ్‌పూర్ లక్నో మార్గంలో, జేబ్‌కాట్లలోని సరుకులనూ, వస్తువులనూ దొంగలిస్తూండిన దుండగీళ్ళముఠానను గురించి, రైల్వే బోర్డులో నేర పరిశోధనా విభాగం వారు ఆచూకీ తీశారు. ముగ్గురు రైల్వే ఉద్యోగులతో సహా మొత్తం నలుగురిని ఈ సందర్భంలో అదుపులోకి తీసుకున్నారు. వారి ఇళ్లలో సోదాజరిపి, బంగారు ఆభరణాలతో సహా, ఈదొంగల పాలయిన చాలా ఆస్తిని స్వాధీనపరచుకున్నారు. ఈ ముఠా గత రెండు సంవత్సరాల పై చిలుకునుంచీ దొంగతనాలు చేస్తున్నది.

పొరుగున ముస్లిం దేశాభివృద్ధి సహించలేకపోవడమే ఇండియా వైరానికి కారణమట

ఆయూబ్ రచించిన గ్రంథంలో పత్రభాష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ.)

పాకిస్తాన్ రేడియో, పత్రికలలో నేడు, కాశ్మీర్, ముస్లిమేతరులైన "శత్రువుల"కు వ్యతిరేకంగా ఇస్లామిక్ ఐక్యసంఘటన, అయూబ్ ఖాన్ జీవితాసుభవాలను గురించి ఇటీవల వెలువడిన "మిత్రులేకాని ప్రభువులు కాదు" గ్రంథం ప్రధానంగా చర్చనీయాంశమైనవి.

అయూబ్ రచించిన ఈ గ్రంథం పాకిస్థాన్‌లో పెద్దఎత్తున వాదోపవాదాలు ప్రారంభమైనాయి. "అంతర్జాతీయ కూటములకన్నా ప్రాంతీయ రాజ్యాలు సంఘటితం కావడంద్వారా అగ్రరాజ్యాలతో లావాదేవీలు జరిపేవిషయం వ్యక్తిత్వం నిలుపుకోవచ్చునే" వాదన అయూబ్ రచనకు ప్రాతిపదిక

ఆయూబ్ ఆ గ్రంథంలో యిలా అన్నారు.-కాసాబ్లాంకా నుండి జకార్తా వరకు ఉన్న దేశాలు ఇస్లామ్‌మతం విశ్వసిస్తున్నాయి గనుకనే అగ్రరాజ్యాలు వాటిని సంశయిస్తున్నాయి. ఇస్లామ్ సూత్రాలను గురించి ఆరాజ్యాలమధ్యగల విభేదాలేమైనాకావచ్చు. వాటి వైఖరేమైనా, కావచ్చు కాని కమ్యూనిస్టు రాజ్యాలు క్రిస్టియన్ రాజ్యాలు హిందువుల భారతదేశం వాటన్నిటిని ముస్లిమ్ రాజ్యాలుగానే పరిగణిస్తాయి.

"భారత దేశానికి ముస్లిమ్‌లపట్ల ప్రగాఢమైన ద్వేషం ఉన్నది. పొరుగున ఒక ముస్లిం రాజ్యం అభివృద్ధి చెందడం వారికి నమ్మశక్యంకాకపోవడమే పాకిస్తాన్ పట్ల వారి వైరానికి కారణం. అదే కారణంవల్ల తమ సరిహద్దులకు సమీపంలో కాని, దూరంగా మధ్యధైనా కాని, ముస్లిమ్ రాజ్యాలు సంఘటితం కావడాన్ని ఇండియా ఎన్నడూ సహించజాలదు.

"షేక్ అబ్దుల్ పదవీచ్యుతి జరిగిన సంఘటన 14వ వార్షికోత్సవం" గురించి పాక్ పత్రికలు విపులంగా ప్రచారం చేస్తున్నాయి.

షేక్ అబ్దుల్లా పట్ల సానుభూతి ప్రకటిస్తూ పాకిస్తాన్‌లో పెక్కు చోట్ల బహిరంగ సభలు ప్రదర్శనలు ఉరేగింపులు జరిగినట్లు పత్రికలు పేర్కొన్నాయి.

కాశ్మీర్‌లో సంభవించే సంఘటనలు వాస్తవమైన వైనా లేక, భయం వారి కల్పనే అయినా రేడియో పత్రికలు ప్రముఖంగా ప్రచారం సాగిస్తున్నాయి. అయితే ఇటీవల ఒకానొక కాశ్మీర్ బ్రాహ్మణవంశ బాలికను అన్యమతస్తులు అపహరించి తీసుకుపోయిన ఉదంతంపై చెలరేగిన ఆందోళనోద్యమం గురించిన ప్రస్తావనను అప్రధానంగా ఆ పత్రికలు చిత్రిస్తున్నాయి.

పాకిస్తాన్ రేడియో నిన్న మొన్నటి ఒక వార్తా ప్రసారంలో ఇలా పేర్కొన్నది:- "ఆక్రమిత కాశ్మీర్ (భారత దేశం అధీనంలోనిప్రాంతం)లో శ్రీనగరంలో జరుగుతున్న ప్రదర్శనలో మరి ఐదుగురిని అరెస్టు చేశారు. మంగళవారం నాడు జరిగిన సంఘర్షణలలో 49 మంది పోలీసులతో సహా 100 మంది గాయపడ్డారు." మత ఉద్యమానికి దారితీసిన సంఘటన ప్రస్తావనేలేదు

సాంస్కృతికవిప్లవంలో సైనికాధికారుల పొరపాట్లు

చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "రెడ్ ఫ్లాగ్" అంగీకారం

హాంగ్ కాంగ్, ఆగస్టు 20 రాయిటర్

కొంతమంది ప్రాంతీయ సైనికాధికారులు పొరపాట్లు చేసినట్లు చైనా కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతిక "రెడ్ ఫ్లాగ్" ప్రకటించింది.

అయితే అత్యంత విప్లవ పూర్వక మైన సమస్యలతోటి కూడిన వర్గపోరాటంలో పొరపాట్లు రాకుండా జాగ్రత్త పడడం కూడా సాధ్యపడదని ఆ పత్రిక పేర్కొన్నది.

గరనెల వూహాన్‌లో జరిగిన సంఘటనవల్ల ఏర్పడిన కళకం నుండి సైన్యప్రతిష్ఠను కాపాడడానికే "రెడ్ ఫ్లాగ్" ఆ వ్యాసాన్ని ప్రచురించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

"విప్లవంలో కొన్ని పొరపాట్లు కూడా అనివార్యమవుతాయని ఆపత్రిక వ్రాసింది."

ప్రజావిమోచ

షార్ట్‌హాండ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Aug. 20.
The following is the provisional list of successful candidates of Government Technical Examinations held in June 1967 in Shorthand (English and Telugu) and High Speed Tests in English Shorthand, subject to final confirmation in the Andhra Pradesh Gazette The passed candidates of Lower and failed candidates of Lower and Higher are allowed time upto 11-9-1967 to submit their applications for admission to Nov / Dec 1967 Exams without penal fee

English Shorthand Lower Grade

FIRST CLASS No candidate passed

SECOND CLASS

SRIKAKULAM 110 only
VIZIANAGARAM 259 and 418
VISAKHAPATNAM 541 560 615 618 620 641 835 887 894 902 932 989 1003 1005 1062 1068 1112 1113 and 1216
KAKINADA 1655 1656 and 1774
AMALAPURAM 1927 and 2050
RAMACHANDRAPURAM 2211 only

RAJAHMUNDRY 2469 2564 2568 2570 2572 2575 2622 2665 and 2687.
ELURU: 2988 2989 2992 and 3039
BHIMAVARAM: 3404 and 3450
PALAKOL: 3748 3762 3774 3775 3777 and 3837.

TADEPALLIGUDEM 3862 only
TANUKU· 4033 and 4225
MACHILIPATNAM 4348 4355 4356 4358 4417 4443 and 4458
VIJAYAWADA 5173 5381 5383 5402 5404 5441 5749 5750 5762 5767 5990 6044 and 6113

GUDIVADA 6304 6378 6452 and 6473.
GUNTUR: 6501 and 6703
BAPATLA: 7446 only

TENALI: 7731 7733 7740 7744 7746 7747 7748 7749 7809 7810 7814 7815 7890 7945 7949 7951 8180 8230 8234 8235 8240 8248 8250 8251 8254 8255 8261 8277 8279 8281 8282 8284 8288 8537 and 8551.
ONGOLE· 8902 and 8914
NELLORE: 9078 9080 9127 9149 9298 9299 and 9366.
KURNOOL 9805 only
ADONI: No candidate passed
ANANTAPUR· 9974 10115 10187 10188 and 10258.
CUDDAPAH: No candidate passed.
PRODDATUR· No candidate passed.
CHITTOOR: 10838 only.
TIRUPATI. 11037 only
HYDERABAD. 11384 11487 11488 11541 11672 11821 12339 12349 12417 12835 12838 12924 12925 12926 12944 12995 13131 13132 13134 13175 13203 13205 13210 13216 13253 13368 13369 13399 13400 13451 13608 13668 13677 13707 13709 13737 13776 13784 13788 13804 and 13811.
SECUNDERABAD: 14460 14562 14649 14651 14659 14660 14661 14663 14704/ 14723 14725 14732 and 14791.
WARANGAL· 14833 14834 and 14833
NIZAMABAD· 15175 only
KARIMNAGAR. No candidate passed.

Higher Grade

FIRST CLASS. No candidate passed.

SECOND CLASS–

SRIKAKULAM· 239 only
VIZIANAGARAM· No candidate passed
VISAKHAPATNAM 656 671 779 780 781 783 873 and 1217.
KAKINADA: No candidate passed

AMALAPURAM. 1941 only
RAJAHMUNDRY 2735 only
ELURU: No candidate passed
BHIMAVARAM. 3454 only
TANUKU: No candidate passed.
MACHILIPATNAM: 4385 only
VIJAYAWADA No candidate passed.

GUDIVADA: 6450 only
GUNTUR: No candidate passed
TENALI· No candidate passed
NARASARAOPET No candidate passed

ONGOLE 9028 only
NELLORE. No candidate passed
KURNOOL. No candidate passed
ANANTAPUR No candidate passed.

PRODDATUR No candidate passed

CHITTOOR No candidate passed
TIRUPATI 11036 only

HYDERABAD 11362 11494 12980 13135 13138 13229 13231 13251 13538 13733 13740 13744 13750 13761 13762 13792 13816 and 13828
SECUNDERABAD: 14112 14113 14114 14115 14116 14199 and 14475.
WARANGAL: 15059 and 15060.
KARIMNAGAR: No candidate passed.

SHORTHAND HIGH SPEED
150 W.P.M.
VIJAYAWADA. No candidate passed.
HYDERABAD: 13248 and 13346.
SHORTHAND HIGH SPEED
180 W.P.M.
No candidate passed.
SHORTHAND HIGH SPEED
200 W.P.M.
VIJAYAWADA: The result of the candidate with the Regd. No. 6142 will be announced later.

TELUGU SHORTHAND
LOWER GRADE
No candidate passed.
HIGHER GRADE
PALAKOL: 3760 only.
HYDERABAD: No candidate passed.

Technical Exam. Results

HYDERABAD. Aug. 20.
The following is the provisional list of successful candidates of Government Technical Examinations held in June 1967 in Agriculture subject to final confirmation in the Andhra Pradesh Gazette.

LOWER GRADE
FIRST CLASS

RAJAHMUNDRY: 2333 only.
BHIMAVARAM: 15545-A only.
GUNTUR: 7222 only.
SECOND CLASS
SRIKAKULAM: 90 91 and 94.
VIZIANAGARAM: No candidate passed.
KAKINADA: 1667 only.
AMALAPURAM 1906 and 1907
RAJAHMUNDRY· 2334 2341 2345 2349 2353 2354 2361 2365 2367 2368 and 2369
ELURU 3200 3212 and 3214
BHIMAVARAM 3459 3460 3461 3462 3463 3466 3467 3468
TANUKU· 4237 4238 4239 4242 4247 4248 4249. 4251 4258 4261 4262 4263 4266 4271 4273 4275 4276 4278 4279 and 4282
MACHILIPATNAM 4762 4766 4772 4774 4776 4777 and 4782
VIJAYAWADA 6179 6187 and 6188
GUNTUR 7129 7136 7137 7145 7146 7152 7157 7162 7163 7170 7176 7177 7188 7189 7191 7197 7195 7196 7206 7212 7221 7223 7227 7228 7230 and 7232.
BAPATLA: 7688 7689 7692 and 7696.
NELLORE 9368 9369 9371 9372 9373 9374 9377 9378 9380 9381 9382 9385 9386 9388 9889 and 9390
ANANTAPUR 10265 10267 10269 10270 10276 10279 10280 10281 10283 10285 10286 10288 10290 10293 10295 10296 10297 and 10299
TIRUPATI 10919 10923 10921 10927 10928 10931 10936 10951 10954 and 10955

HIGHER GRADF
FIRST CLASS

BHIMAVARAM. 3481 only
TANUKU 4270 4277 and 5285
SECOND CLASS
SRIKAKULAM 102 only
VIZIANAGARAM 478 and 479
KAKINADA 1668 only
RAJAHMUNDRY· 2336 2342 2346 2347 2352 2359 and 2364
ELURU 3191 3192 3194 3195 3197 3198 3202 3201 3205 3207 3210 and 3213

BHIMAVARAM 3470 3471 3473 3474 3477–3478 3482 and 3483

TANUKU 4234 4241 4245 4250 4252 4253 4254 4255 4257 4259 4260 4267 4274 4281 and 4283
MACHILIPATNAM 4769 4771 4773 4775 4778 4779 and 4783
VIJAYAWADA 6169 6171 6181 6184 6194 and 6195
GUNTUR 7128 7132 7141 7142 7143 7147 7149 7150 7159 7165 7166 7167 7168 7199 7215 7216 7217 7218 7219 7224 7226 and 7234
BAPATLA 7691 and 7693.
NELLORE 9394 only

బొంబాయిలో విదేశీ ప్రయాణీకుని ఆత్మహత్య

బొంబాయి ఆగస్టు 20 (యు.ఎన్.ఐ) పిడ్నీనుండి ఎయిర్ ఇండియా విమానంలో నేడు పెరువరూనుండి ఇక్కడికి వచ్చిన ఒక ప్రయాణికుడు ఆత్మహత్య చేసుకొన్నాడు.

అతనిపేరు యూనెనేపిరి అని అతను పెరూవా జాతీయుడని తెలుస్తున్నది. విమానాశ్రయం లోని గదిలోకి వెళ్ళి నోట్లో ఉరిపోసుకొని అతడు చనిపోయాడు.

వచ్చేనెల 5న రాష్ట్రపతి నాగార్జునసాగర్ సందర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 20

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ వచ్చేనెల 5 6 తేదీలలో నాగార్జున సాగర్‌ను సందర్శిస్తారు. ఆయన రేపు బొంబాయికి వెళ్ళి 24వ తేదీ సాయంత్రానికి నగరానికి తిరిగివస్తారు. మరుసటిరోజు మధ్యాహ్నం ఇక్కడి రాజ్‌భవన్‌లో జరిగే విందుకు రాష్ట్రపతి హాజరు అవుతారు. 26వ తేదీన ఆయన రీజనల్ కెన్సర్ ఆస్పత్రిని సందర్శిస్తారు. 27వ తేదీ రాష్ట్రగవర్నర్ రాష్ట్రపతి గౌరవార్థం అల్పాహారవిందు చేస్తారు. రాష్ట్రపతి జాకీర్ హుసేన్ 28న బెజ్వాడా ఫిల్మ్ పిడిణ సంస్థను ప్రదర్శించి కేంద్రాన్ని 29న సాలార్ జంగ్ మ్యూజియంనుసందర్శిస్తారు. 30న ఆయన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌ను సందర్శించి ఇ.యం. ఇ. స్కూలులో జరిగే సన్మానసభకు హాజరు అవుతారు. 31వ తేదీ మధ్యాహ్నం రాష్ట్రముఖ్యమంత్రి విశ్రాంతిగృహానికి విందుకు రాష్ట్రపతి హాజరవుతారు. సాయంత్రం రవీంద్రభారతిలో రాష్ట్రపతి వచ్చేనెల 4న విందుచేసి 5వ తేదీన న్యూఢిల్లీకి వెళ్లుతారు.

త్యాగనిగ్రహాలద్వారానే ధరలు, వేతనాల పెరుగుదలకు అంతం

కేంద్ర కార్మిక శాఖమంత్రి జైసుఖ్‌లాల్ హాథీ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 20 (యు ఎన్, ఐ) ఒకటినిమించి మరొకటి పెరిగిపోవడానికి ధరలు, వేతనాలు పోటీపడడాన్ని ఏమైనాసరే అంతంచేయక తప్పదని కేంద్ర కార్మిక పునరావాసశాఖామంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు ఇక్కడ ప్రకటించారు.

మద్రాసుపోర్టు, డాక్ వర్కర్స్ కాంగ్రెస్ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, వినియోగంలో నిగ్రహం చూపడం, అధికోత్పత్తి, నిర్బంధ పొదుపు, ఇతరసాంఘిక ఆర్థిక నిర్బంధాలు విధించడానికి ఒక సమగ్రమైన పథకం రూపొందించినప్పుడే ఇది సాధ్యమవుతుందని శ్రీ హాథీ అన్నారు.

ధరలు పెరగడం, వేతనాలు పెరగడం ఒక విషవలయం అని ఆయన అన్నారు. దేశం అతి క్లిష్టదశలో ఉన్నదని, ఈ కష్టకాలం నుండి బయట పడడానికి ప్రతి ఒక్కరూ త్యాగం చేయాలని ఒక్క వర్గం మాత్రమే త్యాగం చేయడం చాలదని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరూ త్యాగం చేయడానికి సడుంకట్టవలసిన సమయం మన దేశ ఆర్థిక స్థితి చేరుకొన్నదని శ్రీ హాథీ అన్నారు. నేడు కష్టాలు, మన నిగ్రహ నిర్ణయాలు పరిణత సుందరమైన సుఖదాయకమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి తోడ్పడుతాయని ఆయన అన్నారు. ఈ సుఖసౌభాగ్యాలు జాతి యావత్తూ అభివృద్ధియని, కార్మికులు కూడా దానిలో భాగమేనని ఆయన అన్నారు.

గొంతులో కాలేజీ విద్యార్థుల కొట్లాటలో 12 మందికి గాయాలు

రాజకోట్ ఆగస్టు 20 (యు ఎన్.ఐ) ఇక్కడి 24 మైళ్ళ దూరంలోని గొండాల్‌లోని సిక్ ట్రెయినింగ్ కాలేజీ విద్యార్థులలో రెండు వర్గాల మధ్య నిన్న జరిగిన కొట్లాటలో 12 మంది గాయపడ్డారు.

సైన్యం సహాయంతో పెత్తనం చేయడానికి మావోవర్గయత్నాలు

1967 ఆగస్టు నెలలో చైనా ప్రజా విముక్తిసైన్యం తన 40వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆ సైన్యం సుదీర్ఘమైన, ఉజ్వలమైన పోరాటాలు జరిపింది. అది ప్రజలకుచేసిన సేవలు నిస్వార్థంగాగొప్పవి చియాంగ్-కై-షేక్ కొనసాగించినదండనచర్యలనుఅధిగట్టిగ ప్రతిఘటించింది. జపానుదురాక్రమణదారులను, తొత్తుఅధికారులను భావెల్లులు కొట్టింది. చైనా ప్రజావిప్లవపు మహత్తర ఆశయ సాధనకోసం వేలాది వీరసైనికులు తమ ప్రాణాలను అర్పించారు. విదేశీ గుత్త పెట్టుబడిదార్లు, భూస్వాముల, వర్తకుల, పెట్టుబడిదార్ల పీడనను నిర్మూలించడమే ఆ విప్లవపు లక్ష్యం.

చైనా ప్రజలు తమ సైన్యాన్ని చూసి గర్వపడతారు. అది న్యాయమే కూడా. అందుచేతనే, చైనా దేశానికి నిరంకుశ పరిపాలకుడవాలనే కోరికతో మావో అనుసరించే దుందుడుకు విధానఫలితంగా చైనా ప్రజాసైన్యపు నేటి పరిస్థితి దానిలోని సైనికులకు ఆఫీసర్లకు అత్యంత విషాదకరమైనదిగా తయారైంది. "ప్రజావిముక్తిసైన్యం" అనే గర్వకారణమైన పేరుగల ఆ సైన్యాన్ని ప్రజలను అణచే ఒక నిరంకుశ సైనిక యంత్రంగా మార్చివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

తుపాకి రాజ్యమేలుతోంది

అపరిమితమైన అధికారంకోసం కొనసాగించే పోరాటంలో మావో మురా సైన్యాన్ని తమ ప్రధానమైన ఆయుధంగా ఉపయోగించుతున్నారని చేడిక్కడ కొనసాగే "సాంస్కృతిక విప్లవం" తెల్పుతోంది. "రెడ్ గార్డ్‌లు" ఉన్మత్తులైన విద్యార్థులు "రెడ్ రిబెల్స్" చేసే దురంతాలను, సైనికదళాలు బలపర్చాయి. ఆ విధంగా చెనుకబడిన కార్మిక కర్షకులను మోసగించాయి. చట్టసమ్మతగా ఏర్పడిన స్థానిక అధికార సంస్థలను అణచివేసినవారిని బలపర్చాయి. చైనా సాంస్కృతిక విప్లవ ప్రస్తుత దశలో కమ్యూనిస్టుపార్టీ, ప్రజాస్వామిక ప్రభుత్వవ్యవస్థ నాశనం గావింపబడుతున్నాయి "తుపాకి మనకి శక్తినిస్తుంది" అనే మావో వినాదం చేతనైన సైనికపెత్తనాన్ని చెలరేల్పాలనే ఆయన కోరికను వ్యక్తం చేస్తుంది. సైన్యం సహాయంతో ఆ ఆశయాన్ని సాధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సైన్యం తమ దేశపు భూభాగాన్నే తాను ఆక్రమించుకుని కూర్చునే పరిస్థితి నేడు చైనాలో సంభవించింది.

తుపాకి పరిపాలన క్రింద పనిచేయడానికి చైనాకార్మికులందరూ "సంతోషిస్తున్నారు"అని వీకింగు ప్రచారకులు చెబుతున్నారు. కాని ప్రజలు అనుకుంటున్నది మాత్రంవేరు

జూన్ నెలమధ్యలో రైతులకు సైన్యానికి మధ్యతీవ్రమైన వైరుధ్యాలు వచ్చాయని "లండన్ నుండే టైమ్సు"పత్రిక రాసింది. దుర్భరమైన కొత్త పన్నులకు చేసిన ప్రయత్నపుట్టి అధాయాన్ని పంచే వర్గతికి స్థానిక ప్రజలను అంగీకరింపజేయడంకోసం ముఖ్యమైన వ్యవసాయ రాష్ట్రాలకు సైనాలు సంపబడ్డాయి. రైతులకు "లహంకారం" పెరిగిందని వారు "దయ్యాలు, భూతాలు" అని చైనా పత్రికలు, రేడియో నిందించాయి కాని ఆఖరిలో మాడి చావకూడదనేది ఒక్కటే చైనా రైతులు కోరేది.

దేశాన్ని అల్లకల్లోల పరిస్థితిలోకి నడదోసిన దుందుడుకు వాదాలను ప్రజలు బలపర్చడంలేదు. వాస్తవాన్ని చూసి మావో ముసా సైన్యంమీద కూడా పూర్తిగా ఆధారపడజాలదని తోస్తోంది సోవియట్లు నిర్మాణపు సాధనాలనే ఉల్లంఘించే ఈ "సాంస్కృతిక విప్లవా"నికి సైన్యంలో ఎక్కువభాగం కూడా వ్యతిరేకమే. పీకింగ్-ఉయిగుర్ అటోనమస్ ప్రాంతాలలోని ఇన్నర్ మంగోలియాలోనిసైనికబృందాల కమాండర్లయిన వాస్ ఎస్-మావో ఉంనిపూ. తమ ప్రాంతాలలో మావో అనుచుల శక్తులను వ్యతిరేకిస్తున్నారు. వారి సైన్యాలు "రెడ్‌గార్డు"లను "రెడ్ రిబెల్స్"ను చెదరగొట్టాయి. వారు స్థాపించిన అధికార సంస్థలను మూసివేశాయి.

దక్షిణ చైనాలోని ఫుత్సియాన్ రాష్ట్రంలో స్థానిక సైనిక కమాండరు అయిన ఇఫీ. "రెడ్‌గార్డు"ల "సాంస్కృతిక విప్లవ" కార్యక్రమాలను నిరసించాడు. అప్పటికి రాష్ట్రంలో రైతులు లేవదీసిన మావో వ్యతిరేక ప్రదర్శనకు సైన్యం నాయకత్వం వహించింది. సిచువాన్ రాష్ట్రంలో చుంగ్‌కింగ్ లో "రెడ్‌గార్డు"లకూ "రెడ్ రిబెల్స్"తోను పౌరులకు సైనికులకు జరిగిన సంఘర్షణలలో 300 మంది మావో అనుయాయులకు సైన్యానికి మరణించారని ప్రాంతి పత్రికలు వ్రాశాయి. సిక్ చువాన్‌లో చైనా "రెడ్ గార్డ్"లనే ప్రధాన శత్రువుగా "ఇతర తత్వ తీవ్రవాదు"లని పత్రిక పేర్కొంటున్నది. పశ్చిమ పట్టణంలో ఒక [illegible] లో జరిగిన కొట్లాటలో కార్మికులు, సైనికులు కలసి మావో అనుయాయులను కొందరిని మురుగు కాల్వలలోకి తోసివేశారని ప్రకటింపబడింది. [illegible] దేశాల పత్రికల ప్రకారం అణుపరిశోధక కేంద్రాలు నెలకొల్పబడిన సింకియాంగ్ రాష్ట్రంలో సైనిక కమాండరు వాస్ ఎస్-మావో వాటిని కబ్జాలోకి చేస్తున్నాడని అతడు మావో సెటుంగ్‌కు లొంగడంలేదని తెలుస్తోంది. మావో ముసా తమపై దాడి జరిపితే అక్కడ వున్న రహస్య అణ్వాయుధ కేంద్రాన్ని నాశనం చేస్తానని అతడు బెదిరించాడని ఫ్రెంచి పత్రికలు, హాంగ్‌కాంగ్ పత్రిక అయిన "స్టార్" ప్రచురించాయి. జూలై నెలలో ఈ చీకటికలు చైనా నౌకా సైన్యంలోకి కూడా వ్యాపించాయని తెలుస్తోంది.

మావో వర్గం తమ పెత్తందారీ లక్ష్యాల సాధనకోసం చైనాసైన్యాన్ని ఉపయోగించడాన్ని శాంతికాముక దేశాలు దండిస్తున్నాయి. వియత్‌నామ్ దేశభక్తులు సాగించే పోరాటానికి "సహాయం విషయమై పీకింగ్ ప్రభుత్వం చేసిన అతులేని ప్రకటనలను చూసి అమెరికన్ సామ్రాజ్యవాదులు ఎంతమాత్రం ఆందోళన చెందడంలేదు. "మావో కనక పెద్ద సైనిక దళాలను వియత్‌నామ్‌కు పంపితే ఇంట్లో తన శత్రువులముందు అతడు నిరాయుధుడవుతాడు" అని "వాషింగ్టన్ డైరీ న్యూస్" అనేఅమెరికన్ పత్రికవ్యాఖ్యగ రాసింది. మావో, ఆయన అనుచరులన అధికార వ్యామోహం గలవారు,చైనా ప్రజాసైన్యాన్ని ఒక అవమానకరమైన పరిస్థితిలోకి దించివున్నారు.

"నిప్పును కాగితంలో మూట కట్టలేము" అనేది ఒక చైనా సామెత. చైనా సైన్యం విప్లవాత్మక విమోచన పోరాటాలలో కాకలు తీరిన సైన్యం. ఆ సైన్యంలోవున్న చాలామంది ఆఫీసర్లకు సైనికులకు మహోజ్వలమైన చరిత్ర, పేరు ప్రఖ్యాతులు వున్నాయి. అందుచేతనే మావో ముసా ఈ నిప్పుకు అపఖ్యాత "సాంస్కృతిక విప్లవం" అనే కాగితంలో మూట కట్టజాలదని అంటున్నాము. (నోవోస్తి)

జర్నలిస్టుల మహాసభ

(1వ పేజీ తరువాయి)

రాండి గురించి కొన్ని పత్రికా సంస్థలు వేజ్‌బోర్డుకు తప్పుడుసమాచారం తెలిపాయని ఆయన అన్నారు. వర్గీకరణ,ఇంక్రిమెంట్లు వేజ్ బోర్డు సిఫారుసులను పూర్వపు తేదీ నుండి అమలు జరపడం మొదలైన సమస్యలపై పోట్లు సమానంగా ఉన్నాయనీ అధ్యక్షుని పోటు సహాయంతో ఈ సమస్యలు యజమానులకు అనుకూలంగా పరిష్కారమైనాయనీ ఆయన అన్నారు.

ప్రెస్‌కౌన్సిల్ విషయం ప్రస్తావిస్తూ అసంస్థను పర్యాటుచేసిన సరళిని ఆయన విమర్శించారు. ప్రెస్ కౌన్సిల్ పట్ల జర్నలిస్టుల వైఖరే సస్పెన్షన్ ఆచరణ విరుద్ధమైన వైఖరిని అవలంబిస్తున్నదన్న విమర్శకు సమాధానమిస్తూ భారత దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల ఏకైక సంస్థగావ్యవహరించేందుకు పెడరేషన్‌కు గల హక్కుల విషయంలో రాజీపడ శక్తి లేదని ప్రెస్‌కౌన్సిల్ ఏర్పాటుకుచాలా కాలం క్రితమే స్పష్టం చేయడం జరిగిందనీ ఆయన వివరించారు.

ప్రెస్‌కౌన్సిల్‌లో న్యాయంగాప్రాతినిధ్యం పొందదగినవారందరికి సంతృప్తికరంగా ఆ సంస్థ పునర్వ్యవస్థీకరణకు కృషి చేయగలమని ఆయన అన్నారు.

దేశంలోని జర్నలిస్టులకు మంచి శిక్షణా సౌకర్యాలు కల్పించడం అవసరమని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్.ఎల్. అభ్యంకర్ అన్నారు.

భారత వర్కింగ్ జర్నలిస్టులసమాఖ్య 13వ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ, ప్రస్తుతంలో శిక్షణా సౌకర్యాలు సరిపోవడంలేదని ఆయన అన్నారు.

దేశమంతటినుండి సుమారు200మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ మహాసభ మూడు రోజులు జరుగుతుంది.

ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా, కేంద్ర హోమ్‌శాఖ మంత్రి శ్రీ వై.బి. చవాన్ మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వి. పి. నాయక్ సందేశాలు పంపారు.

శ్రీ వి. ఎస్. భూషణరావు అధ్యక్షత వహించారు. మహారాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. కోల్హెవందన సమర్పణ చేశారు.

అంతకు ముందు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రాజన్ స్వాగతం చెప్పారు.

పార్టీ విధాన ముసాయిదా బయట పడినట్టు అతివాద కమ్యూనిస్టు నాయకునిఒప్పుకోలు

మధురై, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో విశేషాలపై తమ పార్టీరూపొందించిన ముసాయిదాలోని అంశాలు బయట పడ్డాయని అతివాదకమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ పి. రామమూర్తి నేడు అంగీకరించారు

కొన్ని పత్రికలలో ప్రకటితమైన సారాంశం తమ ముసాయిదాకు సంబంధించినది ఎంతమాత్రం కాదని ఈపోలిట్ బ్యూరో సభ్యుడు గతశుక్రవారంనాడు అన్నారు. అయితే ఆసారాంశాన్నిజాగ్రత్తగా పరిశీలించిన తరువాత "అది మా ముసాయిదాయే" అని తేలినదని "కొందరు సభ్యులే దానిని వెల్లడించి ఉంటా"రని ఆయన ఇప్పుడు ఒప్పుకొంటున్నారు.

శ్రీ రామమూర్తి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, ఈ పత్రం ఎలా, ఎక్కడ నుండి బయటపడినదో మేము దర్యాప్తు జరుపుతాం" అని చెప్పారు.

శివసేన చర్యలపై అతి నిశిత విమర్శ

శివసేన చర్యలను, ఆగస్టు 15వ తేదీన అతరువాత బొంబాయిశివార్లలో మహారాష్ట్రేతరులపై ఈ సేన జరిపిన దాడులను అతివాద కమ్యూనిస్టుపార్టీ చెందరమిటి తీవ్రంగా ఖండించినది.

శివసేన, దాని అనుచరులు దమిడాది వారిపై చెదపడే దాడులు జరపడంపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తూ ఈకమిటీ తీర్మానించినది.

ఈ తీర్మానాన్ని పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ పి. రామమూర్తి నేడు పత్రికలకు విడుదల చేశారు. తమ పార్టీ మహారాష్ట్రశాఖ సభ్యులు ఇద్దరు శివసేన ఘాతుక చర్యల గురించి నివేదించారని ఆయన చెప్పారు. సియోన్‌లోను కోలివాడలోనూ జరిగిన దాడులలో దమిడాదివారే ప్రధానంగా బాధితులు గురియైనారని ఆయన అన్నారు.

బొంబాయిలోను తత్ఫలితంగా సంభవించిన పరిస్థితులను తెలుసుకోవడానికి, మహారాష్ట్రకు ఉప్పు మంత్రితో మాట్లాడడానికి పార్టి సంయుక్త సభ్యుడు శ్రీ ఉమానాథ్‌ను కేంద్ర కమిటీ నియమించినదని ఆయన చెప్పారు.

ఈ పరిశీలనలో శ్రీ ఉమానాథ్‌కు [illegible] సభ్యుడు పి. ఉపాధ్యాయ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి.ఎన్.అన్నాదురై అంగీకరించారని కూడా ఆయన చెప్పారు.

ఇదిగాక, కేరళ ముఖ్య మంత్రి శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్, పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు, శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ పి రామమూర్తిలతో కూడిన అతివాద కమ్యూనిస్టు నాయకుల ప్రతినిధివర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కొడైకెనాల్‌కు వచ్చినప్పుడు ఆమెను కలుసుకొని బొంబాయిలోని అల్పసంఖ్యాక భాషావర్గాల ప్రాణధనాలకు రక్షణ కల్పించవలసిన అవసరం గురించి నొక్కి చెబుతుందని ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వమూ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుశివసేనతోచేతులు కలిపి, దక్షిణాది వారిపై దాడులను ప్రోత్సహిస్తున్నారని ఈతీర్మానం ఆరోపించినది.

మహారాష్ట్ర హోమ్‌శాఖ మాజీ మంత్రి, ప్రస్తుతం రెవెన్యూశాఖ మంత్రి ఈ శివసేనను ప్రోత్సహిస్తున్నారనిమహారాష్ట్ర పి.సి.సి. అధ్యక్షుడు ఒకశివసేన సభకు అధ్యక్షత వహించారని ఈతీర్మానంపేర్కొన్నది.

తెలంగాణా ఎన్.జి.వోల సంఘం నగరశాఖ ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 20

తెలంగాణా ఎన్. జి. వోల సంఘం నగరశాఖ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీ యం. సిద్దిక్ (ఫీవర్ ఆస్పత్రి) శ్రీ అజీరెడ్డ (సివిల్ సప్లైస్ కమీషనర్ కార్యాలయం) శ్రీ వి. (శ్రీనివాసరావు (జాలిసు కమిషనర్ ఆఫీసు) కార్యదర్శి శ్రీ ఎ. హాచ్. బన్సీలాల్ (మత్స్య పరిశ్రమ శాఖ) సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. ఎ. వర్మ, కె. పి. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ పి. యాదయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ యం. ఎ. హమీద్ ఖాన్. పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ జి. రామయ్య కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీయుతులు ఇ. జేమ్స్, సయ్యద్ యాకూబ్ అలి, ఎస్. రాలిస్సన్, యం. ఎ. వాహిద్, పి. పసంతరావు, ఎ. గోపాల్, రామచంద్రారెడ్డి వామనరావు.

త్రిభాషా సూత్రానికి కేంద్ర స్థాయీ సంఘ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

పాఠశాలల విద్యాబోధనలో త్రిభాషా సూత్రాన్ని సవరణలతో కేంద్ర విద్యాసలహామండలి స్థాయీ సంఘం ఆమోదించినట్టు తెలుస్తున్నది.

సలహా మండలి సమావేశం 22వ తేదీన జరిగినప్పుడు ఈ నిర్ణయాన్ని ధ్రువీకరించడం జరుగుతుంది.

పాఠశాలలో భాషలను బోధించే విషయంలో దిగువ సూత్రాలను పాటించాలని స్థాయీ సంఘం భావిస్తున్నది.

విద్యార్థి హైస్కూలు విద్య (10వ తరగతి) పూర్తిచేసేలోగా మూడు భాషలలో పరిజ్ఞానం సంపాదించడం వాంఛనీయం.

మాతృ భాషకాక ప్రాంతీయభాష హిందీలేక రాజ్యాంగం షెడ్యూలులోని భాషలలో మరొకటి ఏదైనాకాని, ఇంగ్లీషు లేక మరో ఇతర భాషకాని మొత్తం మూడుభాషలు అభ్యసించాలి.

అన్నీ సెకండరీపాఠశాలలలో మూడు భాషల బోధనకు సదుపాయాలు కల్పించింది.

భాషా బోధనలో కొత్తపద్ధతులు రూపొందించాలి.

వివిధ భాషలను ఏయే దేశాలలో ప్రారంభించాలనే విషయంలో కఠిన నియమాలు ఉండరాదు.

విద్య ఆయాదశల అవసరాలదృష్ట్యా హిందీ ఇంగ్లీషులలో సరిపడినంత పరిజ్ఞానాన్ని సంపాదించుకొనడానికి విద్యార్థులకు సదుపాయాలు ఉండాలి.

స్థాయీ సంఘ సమావేశానికి విద్యాశాఖ మంత్రి అధ్యక్షత వహించారు.

సాంఘిక సమ్మైక్యతను పెంపొందించడానికి. అన్ని వర్గాలకు సమానావకాశాలు కల్పించడానికి సమష్టి పాఠశాలలు అత్యావశ్యకం.

ఈ లక్ష్యసాధనకైన ఇప్పుడు ధనికులు నీదలకు వేర్వేరు పాఠశాలలలో వేరుగాఉంచే పద్ధతి అంతరించాలి.

దేశంలోని అన్నీ ప్రాంతాలలో ఈ సమష్టి పాఠశాలలు నెలకొల్పి బాలలందరికి సమానావకాశాలు కల్పించాలి.

విద్యా వ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు సాధించడంద్వారా. తమ పిల్లలను వేరేపాఠశాలలకు పంపాలనేభావన తల్లిదండ్రులకు కలగకుండా నివారించాలి.

నల్లగొండజిల్లాకు 4వేల టన్నుల బియ్యం సరఫరాకై విజ్ఞప్తి

సివిల్ సప్లైస్ మంత్రికి మెమొరాండం సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 20

నల్లగొండజిల్లాకు కనీసం నాలుగు వేలటన్నుల బియ్యం అయినా అందేటట్టు చూడవలసిందని కోరుతూ శాసన సభ్యులు శ్రీయుతులు ఎన్. రాఘవరెడ్డి, వి. నరసింహారెడ్డి రాష్ట్రరెవెన్యూ సివిల్ సప్లయిస్‌శాఖల మంత్రి శ్రీ వి. బి. రాజుకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

నల్లగొండ జిల్లాలో ఆహార పరిస్థితి ఏ విధంగాను మెరుగుపడనట్టు వారు మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ జిల్లాకు సమృద్ధిగా బియ్యం సరఫరా కాకపోతే పరిస్థితులు మరింత విషమిస్తాయని వారు తెలియ చేసారు. మంత్రి శ్రీ వి. బి. రాజు తనను కలుసుకొన్న శాసన సభ్యులు తెలిపిన విషయాలను సావధానంగా విని వాటిని పరిశీలించి తగు చర్యలు గైకొంటానని వారికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

శివసేన వైఖరిపై దండేకర్ విమర్శ

పూనా, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

పార్లమెంటు సభ్యుడు, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ నారాయణ్ దండేకర్ నేడిక్కడ శివసేన కార్యకలాపాలను ఖండించారు.ఈ సంస్థ కోర్కెలు న్యాయమైనవి కానే కావని ఆయన అన్నారు

శివసేన కార్యకలాపాలనుఖండిస్తూనే కొందరు నాయకులు ఆ సంస్థ కోర్కెలలో కొన్ని న్యాయమైనవనడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

ఉద్యోగాలలో మహారాష్ట్రులకు హెచ్చు అవకాశాలు కల్పించాలనే వాదాన్ని ప్రస్తావిస్తూ, ఉద్యోగానికి వ్యక్తి సమర్థత అర్హత అనేవి ప్రాతిపదిక,

వర్షాభావ పరిస్థితి తట్టుకోవడానికి చర్యలు

ఈ యేడాదికూడా వ్యవసాయోత్పత్తి దెబ్బతింటే

వివిధ రంగాలలో పొదుపునకు సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి.టి.ఐ)

వర్షాలు తగ్గడం వల్ల కలిగిన నష్టాలను పూడ్చుకొని ఆహారోత్పత్తిని గుర్తించి చేపట్టవలసిన అంచనాలు గత రెండు సంవత్సరాలలో జారుమార్లైన దృష్ట్యా, ఈ సంవత్సరం వర్షాలు పడకపోయినాతట్టుకొనేమార్గాలను పరిశీలించాలని ప్లానింగ్ కమిషన్ సంకల్పించింది.

కొత్త సభ్యుల చేరికతో మారిన దృక్పథాన్ని అలవరచుకుంటున్న ప్లానింగ్ కమిషన్ 1967-68 సంవత్సర ప్రణాళికలో వర్షాభావంగురించి చేసిన హెచ్చరికనుకూడా కమిషన్ దృష్టిలో పెట్టుకొన్నది.

ప్లానింగ్ కమిషన్‌లో వచ్చే నెల ఒకటవ తేదీన కొత్త సభ్యులు చేరనున్నారు.

వర్షాలపై కొంతవరకూ ఆశ పెట్టుకోవచ్చని, అయితే మితిమీరిన ఆశలు పెట్టుకుంటే తీరా చివరకు పరిస్థితి ప్రతికూలించిఅంచనాలు తప్పవచ్చని ముందు గైకొనవలసిన చర్యలను వివరిస్తూ రూపొందించిన పత్రాన్ని ఇటీవల పరిశీలనార్థం ప్లానింగ్ కమిషన్ సభ్యులకు అందజేసారు.

ఇంతవరకూ వర్షాలు బాగున్నాయి కాబట్టి వాణిజ్యపంటలు బాగుంటాయని గట్టిగా చెప్పవచ్చు ఇకముందు అంటే సెప్టెంబర్ అక్టోబర్ నెలలలో వర్షాలు పడకపోతే ఆహారధాన్యాలు, పెరుగుదెబ్బతింటాయి అప్పుడికి ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా తగ్గే ప్రమాదంలేదు. వర్షాలుకనక బాగుంటే హెక్టారుకన్నర కోట్ల టన్నుల మేరకు ఉత్పత్తి తగ్గితే పంపిణీ విభాగాన్ని కట్టుదిట్టం చేయడం ముఖ్యావసరమని అ పత్రికలో పేర్కొన్నారు.

ఈ సంవత్సరం కూడా పంటలు దెబ్బతింటే ఆకలిచావులు సంభవించకుండా చూడడానికి ఇంకా ఎక్కువ ప్రాంతంలో ధాన్యాన్ని సరఫరా కార్యక్రమాలన్ని నిర్వహించవలసి ఉంటుంది. దానితో పాటు ధాన్య సేకరణనుబట్టి రేషన్ నిర్ణయించాలి. అంటే కేవలం ప్రజల కొనడానికి చాలినంత మొత్తానికే రేషన్ కోటా నిర్ణయించవలసి ఉంటుంది.

1966 లో కోటి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సరఫరా చేసింది. దానిలో దాదాపు కోటి టన్నుల మేర ధాన్యం విదేశాలనుండి దిగుమతిఅయింది.

1967-68లో 8 కోట్లకు మించి ఉత్పత్తి జరగకపోతే 1968లో కోటి 20 లక్షల టన్నుల ధాన్యాన్నిదిగుమతి చేసుకోవలసి వస్తుంది.

అవసరమైనంత మేర వాణిజ్య ప్రాతిపదికపైనే ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలి. ఇతర దిగుమతులను తగ్గించడం వడ్డీచెల్లింపు వాయిదాలను ఒక సంవత్సరం నిలిపి వేయడంద్వారా అవసరమైన విదేశ మారక ద్రవ్యాన్ని దానికి సమకూర్చారు.

ఇక ధాన్యం సేకరణ విషయంలో పరిస్థితి విభిన్నమైనది. రాష్ట్రం ధాన్యాన్ని సేకరించాలనే పద్ధతిని ఇంతవరకూ అనుసరించడంవల్ల కావలసిన మొత్తం సమకూరలేదు. కాబట్టి మొత్తం దేశమంతటకూ ఒకే పద్ధతిని నిర్ణయించడం అవసరమవుతుంది. అదే సమయంలో అక్రమ నిల్వలు జరగకుండా కట్టుదిట్టాలు చేయాలి.

ఆహార ధాన్యాలు సమృద్ధిగా లేకపోవడంవల్ల కొరత పరిస్థితి నెలకొనవచ్చు. అప్పుడు ఇతర జీవితావసర వస్తువుల ధరలు పెరగడం, మార్కెట్‌లో కనిపించకుండా పోవడంవంటి పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉన్నది. కాబట్టి జీవితావసర వస్తువులను సహకార సంఘాలద్వారా సరఫరా చేయవలసిన అవసరం ఉంటుంది. అప్పుడు కిరసనాయిలు, చక్కెర, సూదివస్త్రం మొదలైన జీవితావసర వస్తువులకు రెండు రకాలుగా ధరలు నిర్ణయించవలసి ఉంటుంది. అంటే కంట్రోల్ ధర, మార్కెట్ ధర అనే రెండురకాల ధరలుఉంటాయి సరఫరా అయేసరకులో 60 శాతంమేర కంట్రోల్ ధరలకు అమ్మివేస్తారు. మిగతా దానిని వెలమార్కెట్ మీద నిర్ణయమవుతుంది.

కరువు కొరత పరిస్థితి సహాయక కార్యక్రమాలను చేపట్టినా అమలు పరచవలసిరావచ్చు. దానికి వలసిన నిధిని సమకూర్చుకోవాలి. దానికి ఈ క్రింది చర్యలను గైకొనవలసిఉంటుంది.

వ్యర్థాతిశయ కార్యక్రమాలపై వలె పెట్టుబడిని, అంత ప్రధానంకాని రక్షణ వ్యయాన్ని తగ్గించాలి. విదేశ రుణాలపై వడ్డీని వాయిదా వేయాలి. జీవన వ్యయం పెరుగుదల మేర ఉద్యోగుల కిరువుభత్యం పెంచే కార్యక్రమాన్ని వాయిదా వేయాలి. అదనపు పన్నులు విధించాలి. ఆదాయపు పన్నులని వసూలు చేయాలి. మిగతా అందరికీ పన్నులేట్టి పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టాలి.

(ప్రకాశిక సౌజన్యం)

మా మూలధన ప్రణాళిక 1968-69వ సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి 2800-2900కోట్ల రూపాయల మధ్య ఉండాలి. అయితే ఈ సంవత్సరం మాదిరి వ్యవసాయోత్పత్తి దెబ్బతింటే 2300-2400కోట్లకంటే మించి పెట్టుబడి సాధ్యంకాదని ఆ పత్రికలో పేర్కొన్నారు.

పౌరరక్షణ చర్యల పరీక్షార్థం ఢిల్లీలో విమాన విన్యాసాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి.టి.ఐ)

పౌరరక్షణ చర్యలను పరిశీలించడానికి చేపడు ఢిల్లీలోఅత్యాధునిక విమాన విన్యాసం జరిగింది.

పౌరరక్షణ చర్యల పరీక్షలకోసం ఉదయం 11గంటల నుండి మూడుగంటల వరకు ఢిల్లీ ఇతర నగరాలకు మూసివేసారు.

భారత, సింహళం ఉమ్మడి మార్కెట్ ఏర్పాటుకు సూచన

కొలంబో, ఆగస్టు 20 యు.ఎన్.ఐ.

భారత సింహళం దేశాలు ఉమ్మడి మార్కెట్ స్థాపించుకోవాలని లేయాపు వాణిజ్యంతో సంబంధంకల ప్రముఖ బ్రిటిష్ వాణిజ్యవేత్త ఎ. జి. ఎమ్మెర్ సూచించారు. లేయాకు వాణిజ్యం విషయంలో ఈ సూచన అనులుకు ఆయన ప్రతిపాదించారు. సింహళం లేయాకును కోటా పద్ధతిపై భారతదేశం దిగుమతి చేసుకోవాలని ఆయన సూచించారు.

క్రిమి సంహారక మందుల సరఫరాకు ప్రత్యేకబోర్డు ఏర్పాటు

పారిశ్రామిక అర్థిక పరిశోధన జాతీయ మండలి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి. టి. ఐ)

ఎరువుల అనిష్టదిబోర్డు పద్ధతిలో క్రిమిసంహారక రసాయనాల సరఫరాకు ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేయాలని ప్రాయోగిక ఆర్థిక పరిశోధన జాతీయ మండలి సూచించింది.

ఈ బోర్డుకు స్వయంపాలనా ప్రతిపత్తి ఉండాలని కూడా మండలి సూచించింది.

క్రిమిసంహారక రసాయనాలనిరోగం కోసం పరపతి సౌకర్యాలు కల్పించడం బోర్డు ప్రధానకార్యక్రమం.

చిడ, పురుగు పట్టి పైరు పంట చెడిపోకముందే క్రిమిసంహారక మందులు ఉపయోగించి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలు విరివిగా చేపట్టాలని, రైతులనుండి అందుకు రుసుం వేసి కించవచ్చునని కూడా మండలి అభిప్రాయ పడింది.

వ్యవసాయ పరిశోధనా సంస్థకు సంపూర్ణ స్వేచ్ఛ

పరిశీలనా బృందం అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకు స్వయంపాలనాధికార ప్రతిపత్తి ఉండాలని, విద్యావ్యవహారాలకు సంబంధించి సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలని పరిశీలనా బృందం తన నివేదికలో సూచించింది.

హాంకాంగ్ చైనా భూభాగమేనని పెకింగ్ వాదన

హాంకాంగ్, ఆగస్టు 20 (కాయిటర్)

హాంకాంగ్ చైనీస్ భూభాగంలో అంతర్భాగమని, చైనీయులుయథేచ్ఛగా అక్కడికి రాకపోకలు సాగించడానికి హక్కున్నదని పెకింగ్ పీపుల్స్ డైలీ పేపరు ప్రకటించింది.

చైనీస్ కార్మికులు, రైతులు బ్రిటిష్ భూభాగంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని హాంకాంగ్ రేడియో ప్రకటనలు ఇటీవల చేసిన ప్రకటనలపై బాహ్యాన్నిస్తూ ఆ పత్రిక పై విధంగా పేర్కొన్నది.

హాంకాంగ్ చైనీస్ భూభాగమేనని అక్రమంగా బ్రిటిష్ దానిని "నిల్వమందు యుద్ధం" తర్వాత పశ్చిమదేశాలకు అందజేసి నిలిపిన విషయమేనని ఆ పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో పేర్కొంది.

"అందుచేత బ్రిటిష్ భూభాగాలలోకి అక్రమప్రవేశం ప్రసక్తిలేదు" అని ఆ పత్రిక స్పష్టంచేసింది.

గారో కొండలలోకి పాకిస్తానీలఅతిక్రమణలు

షిల్లాంగ్, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

నందిరా సుహేంద్రగంజ్ ప్రాంతంలోకి పాకిస్తానీల అతిక్రమణవల్ల గారో కొండల జిల్లా అధికారులు మార్పు పాకిస్తాన్‌లోని మైమన్‌సింగ్ జిల్లా అధికారులకు అభ్యర్థన తెలిపారు.

తూర్పు పాకిస్తాన్ పైపిల్ దళానికి చెందినవారు నందిరా లో ప్రవేశించి భారతీయ ముస్లిమ్ ఒకరిని ఎత్తుకుపోయారు అతిక్రమణ దారులకు స్థానిక ప్రజలకు మధ్య సంఘర్షణలో ఒకరు గాయపడ్డారు. అదేరోజున సుహేంద్రగంజ్ వద్దకూడా పాకిస్తానీలు అతిక్రమణ జరిపి ఒక ఇంటిని దోచుకొన్నారు.

ఆఫ్రికా కాంగ్రెస్ ప్రచార కార్యాలయం ఏర్పాటుకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు. ఎన్. ఐ)

దక్షిణాఫ్రికా జాతి వివక్ష బాధితులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ తమకార్యాలయాన్ని అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున మనదేశంలో నెలకొల్పనున్నది.

విదేశాంగ శాఖ మంత్రి ఆ సంస్థప్రతినిధులకు అనుమతి ఇచ్చారు.

సగర మేయర్ ఎన్నికకు అభ్యర్థుల నిర్ణయ సమస్య

(1వ పేజీ తరువాయి)

ఉంటూ, ప్రస్తుతమును కాపాడడానికి ప్రయత్నిస్తామని ఒక తెరుగుపాటువర్గం వాయకుడు స్పష్టంగా చెప్పారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సూచనపై మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని ఏకగ్రీవంగానే ఎంపిక చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. గత సంవత్సరంతిరుగుబాటు వర్గం సూచించిన అభ్యర్థిని పార్టీ సమావేశంలో ఓడించిన విషయం పాఠకులకు విదితమే.

మునిసిపల్ స్థాయి సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ వి. రాజలింగం, శ్రీ కొండార్జున కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరూ కాంగ్రెస్ అధికారవర్గంలోని రెండు ఉపవర్గాలకు చెందినవారని, ప్రస్తుత మేయర్ పూండ్ర ఉపవర్గంవాడని అంటున్నారు.

గత కొద్దిసంవత్సరాలుగా వస్తున్న ఒక సాంప్రదాయాన్ని ఈసారి వదలుకొన్నట్టు కనిపిస్తున్నది. హైదరాబాద్ సభ్యుడు మేయర్ అయితే, సికిందరాబాద్ సభ్యుడు డిప్యూటీమేయర్ కావడం లేదా సికిందరాబాద్ సభ్యుడు మేయర్ అయితే, హైదరాబాద్ సభ్యుడు డిప్యూటీమేయర్ కావడం అనే సాంప్రదాయంఒకటిఉండేది. శ్రీ శ్యామరావు మేయర్ గాఉన్నప్పుడు సికిందరాబాద్ సభ్యుడు డిప్యూటీ మేయర్ గా ఉన్నాడు. శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి మేయర్ గా ఉన్నప్పుడు హైదరాబాద్ సభ్యుడుడిప్యూటీమేయర్ గాఉన్నాడు.

అయితే గత సంవత్సరమే ఈసాంప్రదాయాన్ని వదలుకొన్నారు. ప్రస్తుత మేయర్, డిప్యూటీమేయర్ ఇద్దరూ హైదరాబాద్ వారే.

మేయర్, డిప్యూటీమేయర్ పదవులను కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 28వ తేదీన ముసిసిపల్ పార్టీ సమావేశం జరుగుతుంది.

ఈస్థానాలకు ఎన్నికలు ఆగస్టు 28వ తేదీన జరుగుతాయి. నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి చివరితేదీ ఆగస్టు 23. నామినేషన్ పత్రాల పరిశీలన 24న జరుగుతుంది. సక్రమంగా ఉన్న నామినేషన్ జాబితాను 25వ తేదీన ప్రకటిస్తారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మెకు కార్మిక పర్గాల మద్దతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 20

నేడు ఇక్కడజరిగిన స్టేట్ సెంట్రల్ బ్యాంకుల ప్రతినిధులు జీవిత బీమా సంస్థ సిబ్బంది ఉపాధ్యాయులసంయుక్త సమావేశం వచ్చే నెల 11న కేంద్ర ప్రభుత్వోద్యోగులు దేశవ్యాప్తంగా జరుపనున్న ఒక రోజు సమ్మెను బలపర్చడానికి నిశ్చయించింది.

ఐ. ఎన్. టి. యు. సి. ప్రతినిధులు మినహా మిగతా ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

వచ్చే నెల 11న నగరంలో జరిగే సమ్మెకు సంబంధించిన ఏర్పాట్లు చూడడానికి రాష్ట్ర ఎ.ఐ.టి.యు.సి. కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన 18 సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటైనది. సమ్మె జయప్రదంగా కొనసాగడానికి గైకొనవలసిన చర్యలగురించి చర్చించడానికి ఈ కమిటీ సభ్యులు ఈ నెల 27న సమావేశమవుతారు. సమ్మె సందర్భంలో ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి వచ్చేనెల 25న వివిధ కార్మిక సంఘాలు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధుల సమావేశం జరుగుతుంది.

యమునా నదికి ఉధృతమైన వరదలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి.టి.ఐ)

యమునానదిలో నీటిమట్టంప్రమాద సూచిని సమీపిస్తున్నది. 672 అడుగుల ఎత్తుమున్న ఈ ప్రమాదసూచి గుర్తుకు నీటిమట్టం నాలుగు అంగుళాలు మాత్రమే తక్కువ ఉన్నది.

ఇప్పటికి 20 గ్రామాలు జలమయమైనాయి. కేంద్ర పాలిత ప్రాంతంలోని మరో 71 గ్రామాలలోకి నీరు ప్రవేశించింది.

నిన్న 15.2 మిల్లిమిటర్ల వర్షం కురిసింది. నీరు ప్రమాదసూచిని మించవచ్చునన్న ఆందోళనతో ఢిల్లీ పాలక సంస్థ 30 లోట్లు, మూడు మోటారు బోట్లను సిద్ధంచేసి ఉంచింది.

ఢిల్లీ పాలక సంస్థవాలంటీర్ సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి 3000 మందికి ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నది.

వరద బాధితులకు ఇళ్ల మరమ్మతుకు తక్కావీ అప్పులు, సబ్సిడీలు మంజూరు చేయడానికి, పశుగ్రాసం సరఫరా చేయడానికి కోటిన్నర రూపాయలు సహాయంగా ఇవ్వాలని ఢిల్లీ పాలక సంస్థ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ప్రత్యేకంగా వ్యవసాయ పరిశోధక సర్వీసు ఏర్పాటుకు అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు. ఎన్. ఐ)

అఖిలభారత వ్యవసాయ సర్వీసుకాక వ్యవసాయ పరిశోధకులకు ప్రత్యేకంగా అఖిల భారత సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థల డైరెక్టర్ల సదస్సు సూచించింది.

వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, జంతు విజ్ఞానశాస్త్ర పరిశోధనలకు చెందిన శాస్త్రవేత్తలందరు ఈ వ్యవసాయ పరిశోధకుల సర్వీసుకు చెందిన వారై ఉంటారు.

ఈ విధంగా ప్రత్యేక సర్వీసు సదుపర్చాటు చేసినట్లయితే ప్రమోషన్ల కోసం ఇతర ఉద్యోగాలలోకి వెళ్ళిపోవక్కరలేదు.

ప్రతి ప్రాజెక్టును స్పష్టంగా నిర్వచించి, సిబ్బందిని కేటాయించాలని, జాతీయ ప్రాముఖ్యతగల ప్రాజెక్టు అయితే కొన్ని సంస్థలు కలసి సమస్యా పరిష్కారానికి పూనుకోవాలని సదస్సు అభిప్రాయపడింది.

సభలో ప్రసంగానికి అనుమతికై అఫ్జల్ బేగ్ అభ్యర్థన

శ్రీనగర్, ఆగస్టు 20 (యు.ఎన్.ఐ)

హజరత్ బాల్ దర్గావద్ద బహిరంగ సభలో ప్రసంగించడానికి అనుమతి ఇప్పించవలసిందిగా కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ మీర్జాఅఫ్జల్ బేగ్ ప్రధాని ఇందిరాగాంధీకి విజ్ఞప్తి చేశారు. అనంతనాగ్ పట్టణం మున్సిపల్ పరిహద్దులు దాటరాదని శ్రీ బేగ్‌పై ప్రస్తుతం ఆంక్షలున్నాయి.

శ్రీనగర్‌లో పరిస్థితులు ప్రశాంతభరితంగా ఉన్నాయనీ, ప్రజాస్వామిక ప్రయోజనాలకు వాటిని కొందరు ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నదనీ దానిని నివారించడమే తన ఆశయమని ఆయన ఒక టెలిగ్రామ్‌ద్వారా ప్రధానికి తెలుపుతారు.

నేడే చూడండి! నేడే చూడండి!
సెంట్రిస్టోడర్స్ సమర్పించు సెన్సేషనల్ చిత్రం
ధనమే ప్రపంచలీల
ఎం.జి. రామచంద్రన్, ఎన్.టి.రామారావు, జయలలిత, ఎం.వి.రాజమ్మ నటించిన
దీపక్ హైదరాబాద్ చిత్రాంజలి సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!
కౌముది పిక్చర్స్
కాలచక్రం
సాగర్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
సరోజ్ వరంగల్ శ్రీనివాసమహాల్ ఖమ్మంమెట్ బాలకృష్ణ

11 వ సంయుక్త వారం
మరపురాని కథ
ప్రభాత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

విజయవంతమైన 6వ సంయుక్త వారం!
నిండు మనసులు
కమల్, రీగల్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
రామా వరంగల్ అశోక్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్
—ఉపకారిలిజ్

నేడే చూడండి!
విక్రమ ప్రొడక్షన్స్ వారి
వసంతసేన
ఈస్ట్‌మన్ కలర్ చిత్రం!
జి.యస్.రంగా యస్.రాజేశ్వరరావు
బసంత్ హైదరాబాద్ అలంకార్ హైదరాబాద్
శ్రీదుర్గాకామందిర్ శ్రీకృష్ణ థియేటర్

అంజలి
రోజూ ఉదయం 10.30 ఆట
మనోహర
కొత్త ప్రింటు
రేట్లు: రు. 0-50, 1-00, 1-40, 1-80

21 వ సంయుక్త వారం
నేడే చూడండి
భామావిజయం
రహత్ - ముషీరాబాద్
సెలక్టు - బోల్గారం
ఆటలు 2-30, 6-00, 9-30

నేడే చూడండి
గౌర ప్రొడక్షన్స్
దేవుని గెలిచిన మహాపురుషుడు
దర్శకత్వం: సంగీతం:
హెచ్. కృష్ణమూర్తి, రాజన్ నాగేంద్ర
కాంతారావు, రాజబాబు వాణిశ్రీ, చలం
మిక్కిలినేని, కాంతారావు,
జగత్ - సికింద్రాబాద్, హైదరాబాద్
అప్సర - లాల్ దర్వాజ.
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
వృష్ణి - పల్లాండ
త్వరలో మీముందు:
ప్రభాత్ - నిజామాబాద్
పూర్ణా రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.L., Editor: Gora Sastry.

ఆకాశవాణి

మంగళవారం 22-8-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోసై
39.42 మీ 8355 కిలోసై
ఉ 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ 6120 కిలోసై
ఉ 8-00 నుండి 9-00 వరకు
42.02 మీ 7140 కిలోసై
ఉ 11-45 నుండి 12-05 వరకు
మ 12-30 నుండి సా 2 30 వరకు
62.50 మీ 4800 కిలోసై
సా 5-30 నుండి రా 10-40 వరకు

ఉ 6-00 వందేమాతరం మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడ నుండి 8 తే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడపలె 7-45 సుగంధసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30విజయవాడపలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

11-45ఉన్నతపాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి 8తే) 1-30ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00వాతావరణ సూచన, గానమధుర 2-30 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ పలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగులోటు 7-30 రేడియో వార్తావాహిని 7-45 పరిహారసమాసామాన్య హారుడు. 7-55 విరామ సంగీతం 8-00 మీరు కోరిన పాటలు 8-40 వాద్యగోష్ఠి 9-00ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రేలె 9-30 డా॥ ఆనంద కే. కుమారస్వామి జీవితంపై రూపకం (విజయవాడనుండి 8తే) 10-00 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన: జనగణమన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోసై)
సా. 5-30 నుండి రా. 10-40 వరకు
శనివారములు మాత్రము
సా. 5-30 నుండి రా. 11-10 వరకు

విశాఖపట్నం

263.6 మీ (980 కిలోసై)

హైదరాబాద్-బి

283 మీ. (1060. కిలోసై)

2-00 సుబ్బలక్ష్మి సంగీత్, మణిరామ్, జన్‌రాజ్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసారసమాప్తి.

8-00 మిరాటీ ప్రోతలకు 8-30 అంజాదాన్ అస్తే ఖయాల్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన. ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం శుభోదయం. ప్రసార వివరాలు 6-10 భక్తిరంజని పుష్పగుచ్ఛం భగవద్గీత సారసంకీర్తనలు 6-40ఆంగ్లములో వార్తలు 6-45సూక్తిముక్తావళి హైదరాబాదు నుండి రేలె 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 శ్రీ. రామానుజ సూక్తి 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30రామాపరపు సుబ్బారావు వీణ 9-00 ప్రసారసమాప్తి.

11-45 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాద్ నుండి రేలె) 12-05 ప్రసార సమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-01 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 2-30 ప్రసారసమాప్తి.

సా. 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పురాణ కాలక్షేపం: 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము6-25 ప్రకటనలదుమ 6-30 పంటసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ పలె 7-30 రేడియోవార్తావాహిని (హైదరాబాదు నుండి రేలె) 7-45 చిత్రతరంగిణి, ఫిల్మ్ సంగీత 8-00 ఉషయమళతోపరిశ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-15 భారత పురోభివృద్ధి సాంకేతిక విద్య ప్రసంగం 8-40 ప్రాదేశిక సుగంధసంగీత 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండిరేలె 9-30 డా॥ ఆనంద కే. కుమారస్వామి పై రూపకం 10-00 రామారావు సుబ్బారావు: వీణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

సగటు ధరలు

బియ్యం	1 కిలో	1.00
గోధుమ పిండి	1 కిలో	0.75
శనగ పప్పు	1 కిలో	1.00
కందిపప్పు	1 కిలో	1.50
పెసర పప్పు	1 కిలో	1.50
మినప పప్పు	1 కిలో	1.50
ఉలవ పప్పు	1 కిలో	1.00
నూనె	1 కిలో	2.00
నెయ్యి	1 కిలో	10.00
ఉప్పు	1 కిలో	0.25
పసుపు	1 కిలో	2.00
కారం	1 కిలో	2.00
చింతపండు	1 కిలో	1.00
బెల్లం	1 కిలో	1.00
కోడిగుడ్లు	1 డజను	1.00
కోడి మాంసం	1 కిలో	4.00
మేక మాంసం	1 కిలో	3.00
పాలు	1 లీటరు	0.75
పెరుగు	1 కిలో	1.00
కూరగాయలు	1 కిలో	0.50
ఆలు	1 కిలో	0.50
ఉల్లిపాయలు	1 కిలో	0.50
టమాటాలు	1 కిలో	0.50
అరటిపండ్లు	1 డజను	0.50
కిరసనాయిలు	1 లీటరు	0.50
సబ్బు	1 కిలో	2.00
సిగరెట్	1 పెట్టె	0.50
బీడీ	1 పెట్టె	0.50
అగ్గిపెట్టె	1	0.25